# రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలి

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి




7లో

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...




సోమవారం 13, జనవరి 2025 8 పేజీలు



# మంత్రి పొంగులేటి కృషితో భూ సమస్యల పరిష్కారం

- జీవో నం 76 తో ఈనెల 31వరకు ఇండ్ల పట్టాల పంపిణి
- పాల్వంచలో 4సర్వేలలోని భూసమస్యలకు పరిష్కారం
- కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటుకు విడుదల కానున్న జీవో
- విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు కోనేరు

కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్‌న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో గత కొన్నేళ్లుగా పెండింగ్లో ఉన్న భూ సమస్యలు త్వరలోనే పరిష్కారం అయ్యేందుకు మార్గం సుగమం అయిందని కాంగ్రెస్ జిల్లా నాయకులు కోనేరు సత్యనారాయణ వెల్లడించారు. ఆదివారం కోనేరు స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడారు. నియోజకవర్గంలోని ప్రధాన పట్టణాలుగా ఉన్న పాల్వంచ, కొత్తగూడెంలకు సంభందించి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను త్వరిగతన పరిష్కరించాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈనెల 10వ తేదీన కొత్తగూడెం సందర్భంగా జిల్లా కలెక్టర్ ను ఆదేశించినట్లు తెలిపారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి జోక్యంతోనే 727,999,444,817, సర్వే నంబర్లలోని భూ సమస్యలను సైతం వెంటనే పరిష్కరించాలని సూచించడంతో సదరు సమస్యలు కూడా పరిష్కారం కానున్నాయన్నారు.

2లో



# భూ వివాదాల పరిష్కారానికి కృషి

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు
- ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి
- నూతన చట్టానికి రూపొందించే రూల్స్ పై సలహాలు అందించాలి
- రెవెన్యూ , అటవీ భూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ, ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి

7లో



# సింగరేణిలో గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి

రెండున్నర గంటలు నిలిచిన గూడ్స్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్ : సింగరేణి(కారేపల్లి జనవరి12) మండల కేంద్రానికి కోతబేటు దూరంలోని రైల్వే లైను పైన గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఈద్గా సమీపంలో మేత మేస్తున్న గేదెలు నీటి కోసం సమీపంలో ఉన్న వాగువైపుకు రైల్వే ట్రాక్ దాటి వెళ్తున్నాయని అదే సమయంలో డోర్నకల్ నుండి కొత్తగూడెం వెళ్తున్న గూడ్స్ రైలు వాటిని ఢీ కొట్టింది.

5లో

# బస్సు లారీ ఢీ



డ్రైవర్ లకు గాయాలు..

గంట పాటు ట్రాఫిక్ ఇబ్బందులు

ఎ సి పి రెహమాన్ చొరవతో క్లియర్

కొణిజర్ల సూర్య ( మేజర్ న్యూస్) : కొణిజర్ల సమీపంలో రెండు లారీలు ఢీ కొన్న రోడ్ ప్రమాదంలో రెండు లారీల డ్రైవర్లకు తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం చోటుచేసుకుంది.వివరాలు హైద్రాబాద్ నుండి వైరా వైపుగా వరిష వెళుతున్న ఓ ప్రవేట్ బస్సు కొణిజర్ల బీబీసీ కెనాల్ సమీపం వద్దకు రాగానే ఎదురుగా ఆగివున్న లారీని చూసి బ్రేక్ కొట్టగా కరీంనగర్ రామగుండం నుండి గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్ కు సంభందించిన ప్లేయాజ్ లారి బస్సును వెనుక నుండి ఢీ కొట్టి ఎదురుగా వస్తున్న లారీని ఢీ కొట్టిన ప్రమాదంలో రెండు లారిలోని డ్రైవర్లు ఒర్సు స్వామి,ఆరీఫ్,దర్మెంధర్ యాదవ్ లకు తీవ్ర గాయాలు అయ్యాయి.వెంటనే స్థానికులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను హాస్పటల్ కి తరలించారు. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణికులకు స్వల్ప గాయాలు అయ్యాయి.

2లో

# జిల్లా ప్రజలకు భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)- జిల్లా వ్యాప్తంగా ప్రజలు సంక్రాంతి పండగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండగ సకల సంపదలతో విరజిల్లాలని... కుటుంబ సభ్యులంతా కలిసి ఆనందంగా జరుపుకోవాలని ఆయన అన్నారు. సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన కాంతి తీసుకురావడంతో పాటు జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఈ సంక్రాంతి పండగ ప్రజల జీవితంలో నిత్యం కాంతులు విరిసిల్లాలి అన్నారు. అలాగే గాలిపటాలు ఎగురవేసే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికీ భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య
www.suryaa.com



## మంత్రి పొంగులేటి కృషితో భూ సమస్యల పరిష్కారం

మొదటి పేజీ తరువాయి

ప్రధానంగా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలో జీవో నం 76 ప్రకారం ఇప్పటికే సిద్ధంగా ఉన్న ఇండ్ల పట్టాలు వెంటనే లబ్ది దారులకు అందించడం జరుగుతుందన్నారు. ఆ జీవో ప్రకారం ఇంకా పెండింగ్ లో ఉన్న క్రమబద్దీకరణ పట్టాలను తయారు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు ఇందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్తగూడెం, పాల్వంచ, సుజాత నగర్ ప్రాంతాలను కలుపుతూ కార్పొరేషన్ గా ఏర్పాటు చేయడం పట్ల అయన హర్షం వ్యక్తం చేసారు. ఇందుకు సంబంధించి సర్క్యులర్ కూడా ప్రభుత్వం జారీ చేస్తూ సదరు కార్పొరేషన్ లోకి ఇంకా ఏమైనా గ్రామాలను విలీనం చేయాలనుకుంటే ఆ ప్రక్రియ కూడా త్వరితగతన పూర్తి చేయాలని తెలిపారు. ఏది ఏమైనా కొత్తగూడెం నియోజక వర్గానికి మాబంచి రోజులు వచ్చాయని అందుకు రాష్ట్ర మంత్రులు తీసుకున్న అభివృద్ధి కార్యక్రమాలే కారణమన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందన్నారు. కొత్తగూడెం కు విమానాశ్రయం ఏర్పాటుకు కూడా చక చక అడుగులు ముందుకు పడుతున్నాయని అందుకు జిల్లాకు చెందిన మంత్రులతో పాటు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్ మోహన్ నాయుడు కూడా సహరిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు రావి రాంబాబు, మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ, భద్రమ్మ, గుగులోత్ కృష్ణ, కొల్లు కొండల్ రావు, లక్ష్మణ్ అగర్వాల్, రమాదేవి,కృష్ణార్జున రావు , ఐకి సత్యనారాయణ, రవి గౌడ్ , మహేష్, పాల్గొన్నారు.

## బస్సు లారీ ఢీ

మొదటి పేజీ తరువాయి

ఎవ్వరికీ ప్రాణాపాయం కాకపోవడంతో అందరు వూపిరి పీల్చుకున్నాను.జాతీయ రోడ్ లో జరిగిన ఈ ప్రమాదం సుమారు రెండు గంటలపాటు ట్రాఫిక్ కి అంతరాయం కలిగింది.వైరా ఎ సి పి రెహమాన్ చొరవతో స్థానిక పోలీస్ సిబ్బంది వివిధ రోడ్ మార్గంలోకి ట్రాఫిక్ ను మళ్లించారు. ఎస్సై సూరాజ్ కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నారు.

## మిత్రుని జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయం

### ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

### 17వ యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





**బూర్గంపాడు, సూర్య ( మేజర్ న్యూస్) :** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 17 సంవత్సరాలుగా మిత్రుని జ్ఞాపకార్థంగా బూర్గంపాడు యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటు వంటి యూసుఫ్ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆదివారం ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై, టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం యూసఫ్ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అతని జ్ఞాపకార్థంగా బూర్గంపాడు యువత ఆధ్వర్యంలో గత 17 సంవత్సరాలుగా ఈ టోర్నమెంట్ నిర్వహించడం చాలా గొప్ప విషయమని వారి మిత్రులను కొనియాడారు. తమ చిన్ననాటి స్నేహితున్ని మర్చిపోకుండా కలకాలం గుర్తుంచుకునేందుకు అతని పేరుతో ప్రతియేటా ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం చాలా సంతోషకరమైన విషయమని వారి మిత్ర బృందాన్ని అభినందించారు. అలాగే క్రీడలు అనేవి యుతలో దాగివున్న నైపుణ్యాలన్ని వెలికితీసి వారి ప్రతిభను ప్రపంచ నలుమూలలు చాటిచెప్పడానికి దోహదపడతాయని తెలిపారు. ముందుగా ఇరు జట్ల క్రీడాకారులను పరిచయం చేసుకొని, క్రికెట్టి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దుగ్గింపూడి కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు భజన సతీష్ కుమార్, భజన ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మహిళా బి బ్లాక్ నియోజకవర్గ అధ్యక్షురాలు బర్ల నాగమణి, లక్ష్మీ పురం మాజీ ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బిఎన్ఆర్ విద్యాసంస్థ ఛైర్మెన్ బిఎన్ఆర్, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు మందా నాగరాజు, ఐఎన్టీయూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వరరెడ్డి, మండల యువజన అధ్యక్షులు హరీష్ యాదవ్, జిల్లా నాయకులు సోహెల్ పాష, బిజ్జం వెంకటేశ్వరరెడ్డి, బెల్లకొండ వాసుదేవరావు, బెల్లంకొండ రామారావు, ఇంగువ రమేష్, కన్నబోయిన సారథి, దాసరి సాంబ, రహీం, చిప్పారాజు, చిర్రా నాని, శనగ కిషోర్, ప్రవీణ్, మహేష్, బబ్బురాయుడు, దద్దుకూరి రమేష్, నామా యుత్ నాయకులు దుద్దుకూరి రాజా, క్రీడాకారులు, క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా బార్అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బార్అసోసియేషన్ , న్యాయవాది పరిషత్ కొత్తగూడెం వారి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ మాట్లాడుతూ వివేకానంద జయంతి, దేశ యువత దినోత్సవాన్ని, అత్యంత గౌరవంతో జరుపుకుంటున్నామన్నారు. స్వామి వివేకానంద జీవితం, తత్వాలు, సందేశాలు ప్రతి ఒక్కరికీ మార్గదర్శకంగా నిలుస్తాయన్నారు. ఆయన చెప్పిన "యువత దేశాన్ని నిర్మించగల శక్తి" అనే మాటలు మనందరికి శాశ్వత స్ఫూర్తిని అందించాయన్నారు. స్వామి వివేకానంద "ఉన్నతమైన లక్ష్యాలను తీసుకోండి, మీ ఆలోచనలను, మీ శక్తిని, మీ ప్రయత్నాలను అన్ని వాటిని ఆ లక్ష్యం వీ ం ద కేంద్రీకరించండి" అని చెప్పారన్నారు. ఈ సందేశం యువతకు ఒక జ్వాలగా మారి, సమాజ సేవలో తమ పాత్రను విశిష్టంగా సృష్టించుకోవడానికి దారితీస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ కార్యవర్గ సభ్యులు తోట మల్లేశ్వరరావు సాదిక్ పాషా, నల్లమల ప్రతిభ ఎస్ ప్రవీణ్ కుమార్ దూదిపాల రవికుమార్, న్యాయవాది పరిషత్ బాధ్యులు, ఏ రాంప్రసాదరావు, జివికే మనోహర్రావు, పాతూరి పాండురంగ విటల్, ఎం దేవేందర్, కృష్ణ ప్రసాద్ సీనియర్, జూనియర్ పాల్గొన్నారు.

## లగడపాటి ఆధ్వర్యంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** స్వామి వివేకానంద 162 వ జయంతిని స్వామి వివేకానంద యూత్ అధ్యక్షులు, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్ చంద్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని గణేష్ టెంపుల్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి సూపర్డెంట్ ఆఫ్ ఇంజనీర్ , సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ లైజన్ ఆఫీసర్ కలవల చంద్రశేఖర్.పూలమాలవేసి నివాళులర్పించి ప్రసంగించారు. యువత స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని, అమెరికాలోని చికాగో నగరంలో జరిగిన సర్వమత సమ్మేళనంలో భారతదేశ ప్రతినిధిగా హాజరై తన ప్రసంగంలో భారతదేశం కీర్తి ప్రతిష్టను ఇనుమడింపజేసే విధంగా మాట్లాడారన్నారని కొనియాడారు. భారతదేశంలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి పేదవారికి సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో రామకృష్ణ మిషన్ ను స్థాపించి ఎందరో అభాగ్యులను అక్కున చేర్చుకున్నారని మానవసేవే మాధవ సేవగా తన జీవితాన్ని కొనసాగించారన్నారు. ఎంతోమంది మహనీయులు స్వామి వివేకానంద రచనల ద్వారా స్ఫూర్తిని పొందారన్నారు. కాబట్టి నేటి యువత అనేక రకాల వ్యసనాలకు గురికాకుండా స్వామి వివేకానంద అడుగుజాడల్లో నడవాలని సమసమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో స్వామి వివేకానంద స్ఫూర్తితో అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనే సామాజికవేత్త లగడపాటి రమేష్ చంద్ ని భారత్ స్కౌట్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫెలోషిప్ ప్రతినిధులు లోగాని . శ్రీనివాస్ ఖాసిం, జ్యోతి రాణి, డాక్టర్ నూరి, చుంచు అంజమ్మ, ప్రముఖులు పిల్లి రాజేశ్వరరావు, గుమలాపురం సత్యనారాయణ, చిట్టి మల్ల చంద్రశేఖర చారి, బొంకూరు. పరమేష్, ముత్యాల హనుమంతరావు, తేలిక.పుల్లయ్య మంచినీళ్ల బిక్షం, కౌన్సిలర్లు రుక్మందర్ బండారి, బాలిశెట్టి సత్యభామ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రావి. రాంబాబు. పాల్గొన్నారు.

## డిఫరెంట్లీ ఏబుల్డు ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### అధ్యక్షుడిగా మాలోత్ జగ్గుదాస్

### దివ్యాంగుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### సంక్షేమ అధికారి లేనినా



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ డిజబుల్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా మాలోతు జగ్గుదాస్, కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఆదివారం స్థానిక పోస్ట్ ఆఫీస్ సమీపాన నూతన కార్యాలయంలో జరిగిన సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ అధికారి లేనినా ముఖ్యఅతిథిగా హాజరై జిల్లా వ్యాప్తంగా దివ్యాంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నానని వారికి హామీ ఇచ్చారు. దివ్యాంగుల సమావేశాల కొరకు తమకు భవనం లేక ఇబ్బందులు పడుతున్నామని టీవీపీఎస్ అధ్యక్షులు సతీష్ గుండపనేని తన దృష్టికి తీసుకురాగా వెంటనే భవనాన్ని కేటాయించినట్లు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో దివ్యాంగులు చాలా ఉత్సాహంగా అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని,దివ్యాంగులు శారీరక లోపం ఉన్న వారు మానసికంగా చాలా బలవంతులుగా ఉంటారని, శారీరక లోపాన్ని సైతం లెక్కచేయకుండా ఉద్యోగులుగా స్థిరపడడం గర్వ కారణం అన్నారు. తాము ఉద్యోగులుగా ఉన్నప్పటికీ సమాజంలో కడు దీనస్థితిలో ఉన్న దివ్యాంగుల కొరకు ఉద్యోగ సంఘం పనిచేయడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. దివ్యాంగుల కొరకు మంజూరు చేసిన నూతన భవనము ఆమె పరిశీలించి ఇంకా ఏమైనా అవసరతలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే సమకూర్చేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు వాసిరెడ్డి మాట్లాడుతూ దివ్యంగుల సమస్యలను ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నూతన ఎన్నికైన గౌరవ అధ్యక్షులు. కొండలరావు, మీనాక్షి జిల్లా అధ్యక్షులు మాలత్ జగ్గుదాస్, ప్రధాన కార్యదర్శి బానోతు లక్కు, కార్యనిర్వాహక అధ్యక్షులు. గుండేటి రాము, యాకుబ్. హ్యాపీ హాఫీసుద్దీన్, కోశాధికారి రమణయ్య, మహిళ ప్రధాన కార్యదర్శి. ఉపేంద్రమ్మ, అసోసియేట్ ప్రెసిడెంట్. ఇస్లావత్ శంకర్, బానోతు గన్య, వరలక్ష్మి కార్యదర్శులు వశ్యా, ఎమ్. ఖీర్య,కళాబాబు రెడ్డి, గోపీచంద్, భద్రు, సాంస్కృతిక సారథి రేణుక, మహిళా కార్యదర్శిలు ఏ. ధనలక్ష్మి, మృదుల, సీతామాలక్ష్మి, వెంకటరమణ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** భారతదేశ మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ మనవరాలు, యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ కుమార్తె ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం రామవరం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎన్ టియూసి నాయకులు, సింగరేణి కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ పాత్ర మరువలేనిదని, కాంగ్రెస్ హయాంలోనే అనేక సంస్కరణలు జరిగాయన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం కాంగ్రెస్ నాయకులు హరి సింగ్, ఎస్.కె హుస్సేన్, సత్యరాజు, లాల్ మొహమ్మద్, లక్ష్మీనారాయణ,పెంటా రెడ్డి శీను, అయూబ్, రవీందర్, కొమరయ్య, కే కళ్యాణ్,రాహుల్ రెడ్డి, మధు, రాజ్ కుమార్, రవీందర్, శ్రీనివాస్ ,బాల ప్రసాద్ పాల్గొన్నారు.

# ఇల్లందులో ఘోర రోడ్డు ప్రమాదం...

### యువకుని మృతి.... మరో ఇద్దరికి గాయాలు



ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)- ఇల్లందు, మహబూబాబాద్ జాతీయ రహదారి పై ఆదివారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఎట్టి నరేష్ (27) అక్కడికక్కడే మృతిచెందగా మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. వేములవాడ నుండి భద్రాచలం ముక్కోటి ఉత్సవాలకు టెంట్ సామాగ్రి తీసుకువెళ్లిన వ్యాన్ తిరుగు ప్రయాణంలో ఇల్లందు పట్టణ సరిహద్దులు దాటి మహబూబాబాద్ వెళుతుండగా జెండాల వాగు టర్నింగ్ లో గేదలు అడ్డు రావడంతో మోటార్ సైకిల్ పై వస్తున్న ఎట్టి నరేష్ అదుపుతప్పి వ్యాన్ కింద పడినట్లు తెలిసింది. మృతుడు ఇల్లందు మండలం లచ్చగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలంలో పంచనామా అనంతరం శవ పరీక్ష నిమిత్తం స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఇల్లెందు సిఐ బత్తుల సత్యనారాయణ తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలు



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)- పట్టణ కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా కోకన్వీనర్ బుడగం రవికుమార్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని ఆయన చూపిన సన్మార్గంలో నడవాలని యువత చేతుల్లోనే భారతదేశ భవిష్యత్తు ఉందన్నారు. యువత చెడు మార్గంలో నడవద్దని అని తెలిపారు. ఈ కార్యక్రమం నందు, రాజు, ప్రతాప్, నాయక్, కాల్వ సుధాకర్, కాల్వ ప్రసాద్, పులుసు ధనలక్ష్మి, గిరిగౌడ్ రామారావు, శ్రీను, తిరుపతయ్య, సుధీర్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్టార్ స్వచ్ఛంద సంస్థ వార్షికోత్సవం



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - పాల్వంచ పట్టణ పరిధిలోని ఒడ్డుగూడెంలో స్టార్ స్వచ్ఛంద సంస్థ 12వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ సుజాత, సిఎంఎఫ్ఐ బాధ్యులు కనకమ్మ, ప్రముఖ వైద్యులు డాక్టర్ నామా బుచ్చయ్య, బివి రావు, కొత్తగూడెం లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్కె దస్తగిరి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టార్ స్వచ్ఛంద సంస్థ ప్రజలకు మంచి అవగాహనను కల్పించి భవిష్యత్తులో మరింత స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని తద్వారా సంస్థను సేవా కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దాలని అందుకు తాము సహకరిస్తామని తెలిపారు.

## ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించిన పట్టణ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ అగ్ర యువ నాయకురాలు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలను ఆదివారం కాంగ్రెస్ పార్టీ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ డానియల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ సుదర్శన్ కోరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులు ఒకరికి ఒకరు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా డానియల్, కోరి మాట్లాడుతూ ఇందిరా గాంధీ పోలికలను పునికి పుచ్చుకున్న ప్రియాంక గాంధీ రాజకీయ చతురత గల విద్యావేత్తఅని దేశానికి కాబోయే ప్రధాని లక్షణాలు కాగల యువ నాయకురాలని అని కొనియాడారు. రాహుల్ గాంధీకి అండదండగా ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో చురుకుగా పాల్గొంటుందని తెలిపారు. దేశ ప్రజలకు రెండు కళ్ళ వలె పేద మధ్య తరగతి ప్రజలకు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ లు వెలుగులు ప్రసాదిస్తారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భోగ నందకిషోర్, కమల్ కోరి,బోళ్ళ సూర్యం,సలీం,శంకర్ పాల్గొన్నారు.

# ఇల్లందు బ్లాక్ డైమండ్ స్టేడియంలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు





న్యాయవాది వాకర్స్ క్లబ్ అధ్యక్షుడిని సన్మానించిన వాకర్స్ క్లబ్ సభ్యులు

ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) - అంతర్జాతీయ ఆధ్యాత్మిక గురువు స్వామి వివేకానంద162 వ జయంతి వేడుకలు ఆదివారం ఇల్లందులోని జెకె బ్లాక్ డైమండ్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వాకర్స్ క్లబ్ సభ్యులు సీనియర్ న్యాయవాది దంతాల ఆనందును ఘనంగా సన్మానించారు. అనంతరం భద్రాద్రి జిల్లా ప్రచార ప్రముఖ మామిడి ప్రకాష్, సామాజిక సంఘసంస్కర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు దంతాల ఆనంద్ మాట్లాడుతూ స్వామి వివేకానంద సామాన్య మానవుడు కాదని అంతర్జాతీయ ఆధ్యాత్మిక గురువని మన దేశంలో ఆయన పుట్టడం మన దేశ ప్రజల అదృష్టమని అన్నారు. దేశంలో పుట్టిన వివేకానందుడు దేశ విదేశాలలో తిరిగి భారతదేశ ఔన్నత్యాన్ని ప్రాముఖ్యతని ఆచార సంప్రదాయాలను తెలియపరచిన మహానుభావుడని కొనియాడారు. మానవులు ఓర్పుని సహనాన్ని క్షమా గుణాన్ని అలవర్చుకొని తీరాలని ఈ శాశ్వత నీతి పాఠాన్ని నేర్చుకొని దానికి కట్టుబడి ఉండాలని,సుఖాన్ని స్వీకరించేవాడు దుఃఖాన్ని కూడా స్వీకరించాలని వివేకానందుడు పేర్కొన్నారని తెలిపారు.దుఃఖం లేని సుఖాన్ని పొందగలమని మనందరి వెర్రి ఆలోచన మాత్రమే అని అన్నాడని తెలిపారు. సుఖానికి స్వాగతం చెప్పేవాడు దుఃఖానికి కూడా స్వాగతం చెప్పి తీర వలసిందేనని అన్నారని తెలిపారు. నిజమైన విజయానికి,నిజమైన సుఖానికి గొప్ప రహస్యం ఇదేనన్నారు. ఎవరు ప్రతి ఫలాన్ని ఆశించరో ఎవరు పూర్తిగా నిస్వార్థపరులో వారే అందరికంటే ఎక్కువగా విజయవంతులు కాగలరని స్వామి వివేకానంద బోధించారని అన్నారు. మనం సుఖంగా ఉండటానికి అత్యంత సులభమైన మార్గం ఇతరులు సుఖంగా జీవించేలా చేయడమేనని తెలిపారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మున్సిపల్ ఫ్లోర్ మాజీ లీడర్ సుదర్శన్ కోరి, సంతోష్ శర్మ అయ్యగారు, ధీరజ్, రోహిత్, విశ్వనాథం, అప్పలరాజు, కిషన్లాల్, కాకి యాదగిరి, వంగపల్లి రాజయ్య, చిట్యాల సోమయ్య,సత్యనారాయణ, దాస్యం సురేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక

### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్) - దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన కుటుంబం, దేశ మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీల వారసత్వం పుణికిపుచ్చుకున్న మహిళానేత ప్రియాంక గాంధీ అని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, యూపిఏ మాజీ చైర్మన్, రాజ్యసభ ఎంపీ సోనియా గాంధీ కుమార్తె కేరళ రాష్ట్రం వాయనాడ్ నుండి ఇటీవల పార్లమెంట్ సభ్యురాలిగా ఎన్నికైన ప్రియాంక గాంధీ రాబర్ట్ వధేరా జన్మదినం సందర్భంగా పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్ నాయకత్వంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాల్వంచలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల తోపాటు కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ సోనియా, రాహుల్ ల బాటలో మరో జన నేతగా ప్రియాంక గాంధీ పార్లమెంట్ సభ్యురాలు అయిందని, కాంగ్రెస్ కార్యకర్తలు, దేశ ప్రజలు ఆమెను ఆదరించాలని, సంపూర్ణ మద్దతు తెలపాలని కొత్వాల అన్నారు. ఈ సమావేశంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, లేబర్ సెల్ చైర్మన్ సాదం రామకృష్ణ, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు చింతా నాగరాజు, కాపా శ్రీనివాసరావు, ఉండేటి శాంతివర్ధన్, భాషబోయిన అశోక్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, ఎస్ కె చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, ఎస్ కె షఫీ, జాలే కరుణాకర్ రెడ్డి, సందు ప్రభాకర్, బండి నాగరాజు, బొశెట్టి సాంబయ్య, బాదర ఉపేందర్, జర్పుల లింగయ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కంటి ఆపరేషన్ కొరకు 42 మంది హైదరాబాదుకు తరలింపు

### భద్రాచలం మారుతి విద్యాసంస్థలకు సంబంధించిన బస్సు ద్వారా తరలింపు

### జెండా ఊపి ప్రారంభించిన సమాజ సేవకులు, పర్యావరణ ప్రేమికులు, లయన్ డాక్టర్ గొళ్ల భూపతిరావు....



భద్రాచలం సూర్య( మేజర్ న్యూస్)- భద్రాచలం పట్టణంలో ఉన్న మారుతి నర్సింగ్ కాలేజీ కి సంబంధించిన బస్సు ద్వారా కంటి చూపు ఆపరేషన్స్ కొరకు 42 మంది హైదరాబాదు పుష్పగిరి ఆసుపత్రికి తరలించారు.ఈ నేపథ్యంలో పర్యావరణ, ప్రేమికులు లయన్ డాక్టర్ గోళ్ళ భూపతి రావు, జండా ఊపి వాహనాన్ని తరలించారు.అనంతరం లయన్ డాక్టర్ గొళ్ల భూపతి రావు, లయన్ జి. శివ శంకర్ రావులు మాట్లాడారు. కంటి ఆపరేషన్ల నిమిత్తం 742మంది పంపగా 736 మందికి కంటి ఆసుపత్రి లో ఆపరేషన్స్ విజయవంతం గా నిర్వహించి అందరికీ కళ్లజోళ్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ చేతుల మీదగా ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు.ఈ బృహత్తర కార్యక్రమాన్ని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతి నర్సింగ్ కళాశాల, లయన్ క్లబ్ వాసవి క్లబ్, యూ ఎస్ ఏ వారి సౌజన్యంతో నిర్వహించడంజరిగిందని, వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్నిఎంతో శ్రమించి విజయ వంతం చేయటం లో కృషి చేసిన లయన్ డా.గోళ్ళ భూపతిరావు యెస్ ఎల్ కాంతా రావు, లయన్ వేగి సూర్యనారాయణ, సీతారాం రెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు.

## సంస్కృతి ,సాంప్రదాయాలను కాపాడుతున్న హరిదాసు హరినామ సంకీర్తనలు : కౌన్సిలర్ బండారి



కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) - సంక్రాంతి పండుగ వేడుకలో భాగంగా హరిదాసు ఇంటింటికి తిరిగే సాంప్రదాయంలో భాగంగా మా గృహానికి వచ్చిన హరిదాసుకి అక్షయపాత్రలో బియ్యం వేసి సంప్రదాయాన్ని ఇలానే కొనసాగించాలని 35 వార్డ్ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి కోరారు.సంక్రాంతి పండుగ లో భాగంగా సంప్రదాయాన్ని కాపాడుతూ ముందు తరాల వారికి సంప్రదాయాన్ని తెలియపరిచే విధంగా హరిదాసు చేతిలో వీణ, తలపై అక్షయపాత్ర, నుదుట తిలకం, చేతులు చిరుతలు, మెడలో పూలదండ , వాళ్లకి గజ్జలు కట్టుకొని ఊరూరు ప్రతి ఇంటికి తిరిగే సంప్రదాయం హరిదాసుదని బండారి తెలిపారు.హరిదాసు కీర్తనలు పాడుతూ ఇంటింటికి తిరుగుతూ ఇంటి గుమ్మము రాగానే తలపై ఉన్న అక్షయపాత్రలో బియ్యం వేసే సాంప్రదాయం అని తెలిపారు.

# సమిష్టి కృషి తోనే విజయం తధ్యం





### బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్

### ఫైనల్ లో విజేతగా నిలిచిన ఎస్.సి.సి.ఎల్ జట్టు

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్) -** క్రికెట్ జట్టు లో 11మంది సమిష్టిగా ఆడినప్పుడే అవతలి జట్టును ఓడించి విజయం సాధిస్తామని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హైకోర్టు న్యాయవాది యెర్రా కామేష్ అన్నారు.కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో గెట్ టు గెదర్ లెజెండ్స్ క్రికెట్ టోర్నమెంట్ లో ఆదివారం సెమీ ఫైనల్,ఫైనల్ మ్యాచ్ లు జరిగాయి. లీగ్ కం నాకౌట్ క్రికెట్ మ్యాచ్ లు మూడు రోజుల పాటు ఉత్కంఠభరితంగా సాగాయి. ఆదివారం జరిగిన సెమి ఫైనల్ మ్యాచుల్లో విజేతలుగా నిలిచిన ఓజీ జట్టు, ఎస్.సి.సీ.ఎల్ జట్టు ఫైనల్ లో తలపడ్డాయి.ఫైనల్ లో గెలుపొందిన ఎస్.సి.సి.ఎల్ జట్టుకు ముఖ్యఅతిథిగా హాజరైన యెర్రా కామేష్ ట్రోఫీ ని అందజేశారు.టాస్ గెలిచిన ఎస్.సి.సీ.ఎల్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 10 ఓవర్లలో ఎస్.సి.సీ.ఎల్ జట్టు 74 పరుగులు చేసి అయిదు వికెట్లు కోల్పోయింది. 75 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఓజీ లెవన్ జట్టు త్వరత్వరగా వికెట్లు కోల్పోయింది. ఒక దశలో ఓటమి అంచుల్లోకి వెళ్లిన సమయంలో హరి, సురేష్ నాలుగో వికెట్ కు బలమైన భాగస్వామ్యం నెలకొల్పి గెలుపుపై నమ్మకాన్ని నిలిపే క్రమంలో 6వ ఓవర్ వేసిన ఉమేష్ వెంటవెంటనే రెండు వికెట్లు తీయగానే ఓజీ లెవన్ జట్టు పీకల్లోతు కష్టాల్లో పడ్డారు. ఎట్టకేలకు ఫైనల్ మ్యాచ్ లో ఎస్.సి.సీ.ఎల్ జట్టు విజయదుందుబి మోగించింది. రాజేందర్ సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఈ లెజెండ్ క్రికెట్ టోర్నమెంట్ లో 40 సంవత్సరాలు పైబడిన క్రీడాకారులతో నిర్వహించిన ఈ మెగా టోర్నమెంట్ లో స్థానికంగా రాష్ట్ర, జిల్లా స్థాయిలో రాణించిన ఒకప్పటి క్రీడాకారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.సెమీ ఫైనల్ మ్యాచ్ లో యంగ్ స్టార్ లెవెన్, ఎస్.సి.సి.ఎల్ ఉత్కంఠ మధ్య జరగగా చివరి బంతికి ఎస్.సి.సి.ఎల్ గెలుపొందరు. ఈ మ్యాచ్ లకు ఎంపైర్లుగా లింగేష్, జహేద్ లు వ్యవహరించారు. ఈకార్యక్రమంలో అరోరా స్కూల్ ఆఫ్ నర్సింగ్ చైర్మన్ తాళ్ళూరి హరిబాబు దేవర్ల రాజేష్, లింగేశ్, పుష్పరాజ్, దుశాంత్, రాజారమేష్, అనిల్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు

### ఈ నెల 20 వరకు ఉచిత ఆన్లైన్

### మైనార్టీ జిల్లా అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా



**కొత్తగూడెం:** క్రైస్తవ మైనారిటీ మహిళలకు 'ఇందిరమ్మ మహిళా శక్తి' పథకములో భాగంగా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లను పొందేందుకు జిల్లాలోని మైనారిటీ వర్గాలకు చెందిన క్రిస్టియన్ మహిళలు కొత్తగూడెం లోని పాత డిపో ఏరియాలో గల సూర్యోదయ స్కూల్ వద్దనున్న తమ మైనారిటీ సంస్థ కార్యాలయంలో ఈ నెల 20 వరకు ఉచితంగా ఆన్లైన్ చేయడం జరుగుతుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎండీ. యాకూబ్ పాషా తెలిపారు. ఆదివారం స్థానిక మైనారిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యాకూబ్ పాషా మాట్లాడుతూ ఈ యొక్క పథకానికి ధరఖాస్తు చేసుకునేందుకు గాను 21 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగిన వారు తమ వెంట ఆధార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు, బీసీ–సీ కుల ధ్రువీకరణ పత్రము లేదా బాప్తిజం సర్టిఫికెట్, కనీసం 5వ తరగతి స్టడీ సర్టిఫికెట్, తెల్ల రేషన్ కార్డు లేదా ఆహార భద్రత కార్డు తీసుకురావాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలోని వారైతే రూ 1.50లక్షల లోపు, పట్టణ ప్రాంతాలలో రూ 2 లక్షల లోపు ఆదాయ ధ్రువీకరణ పత్రం స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుండి పొందినది తమ వెంట తీసుకొని రావాలన్నారు. అదేవిధంగా గుర్తింపు పొందిన శిక్షణా సంస్థలు, లేదా తెలంగాణ క్రిస్టియన్, మైనారిటి ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా టైలరింగ్ కోర్సులో శిక్షణ పొందిన వారికి ప్రాధాన్యతనివ్వబడుతుందని పేర్కొన్నారు. శిక్షణ పొందిన సర్టిఫికెట్లు ఉన్నవారు తమ వెంట సంబంధిత ధ్రువీకరణ పత్రాలు తీసుకుని రావాలన్నారు. నిరుపేద నిరాశ్రయులు, వితంతువులు విడాకులైన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత కల్పించబడుతుందన్నారు. ఈ అవకాశాన్ని క్రైస్తవ మైనారిటీ మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక మైనారిటీ నాయకులు హుస్సేన్ ఖాన్, షకీల్, సలీం తదితరులు పాల్గొన్నారు .ఇతర వివరాలకు 8886934260, 8520860785 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

# కౌలు రైతులకు రైతు భరోసా పథకం వర్తింపచేయాలి

### రుణ మాఫీ కానీ రైతు రుణాలను ప్రభుత్వం తక్షణమే మాఫీ చేయాలి

### రైతు రుణాల పెరిట రైతులపై బ్యాంకు అధికారుల ఒత్తిడి వెంటనే ఆపాలి

### తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ



**ములకలపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** రుణ మాఫీ కానీ రైతు రుణాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మాఫీ చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని సంఘం కార్యాలయంలో వర్సా శ్రీరాములు అధ్యక్షత జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు మద్దతు ధర చట్టం అమలు చేయాలని, రైతుల పండించిన పంటలకు స్వామినాథన్ సిఫార్సు ప్రకారం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ధరణి బదులు భూభారతి పోర్టల్ ని తీసుకొచ్చే ప్రయత్నం మంచిదైనప్పటికీ పోర్టల్ ద్వారా పెండింగ్ లో సాదాబైమా కింద వచ్చే దరఖాస్తులను పరిశీలించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని, భూ సమస్యలను సత్వరమే ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ధరణి లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిశీలించి భూభారతి ఫార్టల్ ద్వారా పట్టాదార్ పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు రుణాల పెరిట రైతులపై బ్యాంకు అధికారుల ఒత్తిడి చెస్తే చూస్తూ ఊరుకునేది లేదని డిమాండ్ చేశారు. మండలంలోని జప్తుల పేరుతో డిసిసిబి బ్యాంక్ అధికారులు రైతులను మానసికంగా వేధిస్తున్నారని రైతులపై బ్యాంకు అధికారులు ఒత్తిడికి పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి వూకంటి రవికుమార్, గొగ్గల ఆదినారాయణ, గోపగాని లక్ష్మీనరసయ్య, సోయం కృష్ణ, గడ్డం వెంకటేశ్వర్లు, భుక్య శ్రీదేవి, బైరు ప్రసాద్, కోర్సా వెంకటేశ్వర్లు,పెంకె భద్రం, మోట వెంకటేశ్వర్లు, శనగాని వినోద్, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్) -** మకర సంక్రాంతి, వివేకానందజయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ కొత్తగూడెం ఆధ్వర్యంలో భజనమందిర్ రోడ్ లో గల వివేకానంద విద్యాలయం లో ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశ్వహిందూ పరిషత్ పట్టణ అధ్యక్షులు వందనపు శ్రీధర్ హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ ముగ్గుల పోటీకి న్యాయ నిర్ణేతలుగా టీచర్ ఝాన్సీ విచ్చేసి ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు. మొదటి బహుమతి ఎస్ .హరీష, ద్వితీయ, తృతీయ బహుమతులను గెలుచుకున్న ఎస్ . పార్వతీ ,లావణ్య లకు చీరలు అందజేశారు. అలాగే ఈ ముగ్గుల పోటీలో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులు విశ్వహిందూ పరిషత్ వారు అందచేశారు. ఈ కార్యక్రమంలో విశ్వ హిందు పరిషత్ జిల్లా కోశాధ్యక్షులు ఎం విశ్వనాథ శర్మ, పట్టణ సహ కార్యదర్శి నాగుల రవికుమార్, జిల్లా సభ్యులు భాస్కర రెడ్డి, ఆగుళ్ల సుజాత, రేగడి విజయలక్ష్మి, పాల్గొన్నారు.

# ప్రజావాణి రద్దు




**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్)–** సోమవారం భోగి పండుగ సందర్భంగా ప్రభుత్వ సెలవు అయినందున ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగు ప్రజావాణి రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం ఒక ప్రకట నలో తెలిపారు. భోగి పండుగ సెలవు కాబట్టి అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండని కారణంగా ప్రజలు ఈ విషయాన్ని గమనించి ఐడిఓసి కార్యాలయం కు రావద్దని ఆయన తెలిపారు.

# పెద్దమ్మతల్లిని అధికసంఖ్యలో దర్శించుకున్న భక్తులు




**పాల్వంచ రూరల్, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధికసంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండే పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండేకాక ఇతర జిల్లాల నుండి భక్తులు అధికసంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రాశనలు, వాహనపూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడిబియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకొని అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి ఆదేశాల మేరకు సిబ్బంది పర్యవేక్షించారు.

### ఈ నెల 13 న దేవాలయంలో చండీహెూమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) లో పౌర్ణమిరోజున నిర్వహించే “చండీహెూమం” ఈనెల 13వ తేదీన నిర్వహించనున్నట్లు దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్.రజనీకుమారి తెలిపారు. ఈ చండీహెూమం జరిపించుకున్న భక్తులకు అమ్మవారు ఆయురారోగ్య, అష్టశ్వర్యములు కలుగచేయును. ఆర్థిక బాధలు తొలగి, సుఖసంతోషాలతో వర్థిల్లుతారని వేదాలు చెబుతున్నాయి. ఈ చండీహెూమంలో పాల్గొను భక్తులు ముందుగా కాని అదేరోజు గాని రూ.2516 లు చెల్లించి టికెట్ పొంది, మీ గోత్రనామములు నమోదు చేసుకోవలెను. చండీహెూమంలో పాల్గొన్న దంపతులకు శేషవస్త్రప్రసాదములతో పాటు ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడును. ప్రత్యక్షంగా పాల్గొనే అవకాశం లేనివారి పేర సంకల్పం చేసి హెూమం చేయబడును. హెూమంలో పాల్గొను భక్తులు సాంప్రదాయ దుస్తులు మగవారు ధోతి, కండువాను ధరించి, ఆడవారు చీర ధరించవలెనని తెలిపారు. పూర్తి వివరములకు ఫోన్ నెం. 6303408458 ల వారిని సంప్రదించాలని కోరారు.

# కార్మిక సమస్యల పరిష్కార వేదిక సిఐటియు..

**-సింగరేణిలో సిఐటియులో చేరిన పెయింటింగ్ వర్కర్స్..**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి జనవరి12)కార్మికుల పరిష్కార వేదిక సిఐటియు అని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు అన్నారు.ఆదివారం కారేపల్లి బాగం రామ నర్సయ్య భవన్ లో కేలోత్ రవి అధ్యక్షతన జరిగిన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పెయింటింగ్ వర్కర్స్ సిఐటియులో చేరారు వారికి సంఘం సభ్యత్వాలు ఇచ్చి సిఐటియు కండువా కప్పి సంఘంలోకి ఆహ్వాని ంచారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ 20 ఏళ్ల సుదీర్ఘ పోరాట ఫలితంగా భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధి,కార్మికులకు బీమా సౌకర్యంను సాధించుక ోగలిగామన్నారు. సిఐటియు మార్గదర్శకంలో కార్మికులు తమ హక్కుల కోసం చేసే పోరాటాలతో పాటు పని ప్రదేశంలో జరిగే సమస్యల పరిష్కారంకు నిరంతరం కృషి చేస్తుందన్నారు.భవన నిర్మాణ రంగంలో 56 విభాగాలకు చెందిన కార్మికులు ఉన్నారని వారందరినీ ఐక్యం చేసి ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలను లబ్ధి చేకూరాలని సిఐటియు ఆకాంక్ష అని అన్నారు.కేంద్రంలోని బిజెపి కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటుందని కార్మికుల హక్కుల కాలరాయటానికి నాలుగు లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందన్నారు. సిఐటియులో చేరిన ప్రతి కార్మికుని కి అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి దోనోజు లక్ష్మణాచారి, మేడికొండ నాగేశ్వరరావు, మండల అధ్యక్ష కార్యదర్శులు కే లోతు రవి శనగ రాంబాబు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండల కన్వీనర్ కే నరేంద్ర, నాయకులు ముక్కా సీతారాములు, ఎస్.శివ పాల్గొన్నారు.

**పెయింటర్ మండల కమిటీ ఎన్నిక**


పెయింటర్స్ యూనియన్(సీఐటీయు) మండల అధ్యక్షులుగా ఎస్. శివ, కార్యదర్శిగా ఎస్. కే. పాషా, ఉపాధ్యక్షులుగా బీ.సుమన్, సహాయ కార్యదర్శిగా సుదర్శన్, కోశాధికారిగా ఈ.ప్రవీణ్ కుమార్, కమిటీ సభ్యులుగా పీ.అనంత రాములు, వై.వీరేందర్, దేగల రాంబాబు, వడ్లకొండ సాంబశివరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# సింగరేణిలో గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి...

**-రెండున్నర గంటలు నిలిచిన గూడ్స్**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**





సింగరేణి(కారేపల్లి జనవరి12)మండల కేంద్రానికి కోతబేటు దూరంలోని రైల్వే లైను పైన గూడ్స్ రైలు క్రింద పడి 12 గేదెలు మృతి చెందిన ఘటన ఖమ్మం జిల్లా కారేపల్లి సమీపంలో ఆదివారం చోటుచేసుకుంది. కారేపల్లి ఈద్గా సమీపంలో మేత మేస్తున్న గేదెలు నీటి కోసం సమీపంలో ఉన్న వాగువైపుకు రైల్వే ట్రాక్ దాటి వెళ్తున్నాయని అదే సమయంలో డోర్నకల్ నుండి కొత్తగూడెం వెళ్తున్న గూడ్స్ రైలు వాటిని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో 12 గేదెలు మృత్యువాత పడ్డాయి.గేదెలపై నుంచి గూడ్స్ రైలు దూసుకెళ్లటంతో రైలు క్రింద గేదెలు ఇరుక్కపోయాయి. ప్రమాద విషయాన్ని గూడ్స్ డ్రైవర్ కారేపల్లి స్టేషన్ మాస్టర్ తెల్పటంతో రైల్వే సిబ్బంది ప్రమాదస్థలానికి చేరుకోని గూడ్స్ క్రింద ఇరుక్కపోయిన గేదెలను తొలగించే పనిని చేపట్టారు.దీంతో రైలు రెండున్నర గంటలు ట్రాక్ పైనే నిలిచి,ఆట్రాక్ పై ఇతర రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. మృతి చెందిన గేదెలు కారేపల్లికి చెందినవిగా అనుమానిస్తున్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను ప్రదానం చేసిన దయాకర్ రెడ్డి

**- మొదటి బహుమతిని స్పాన్సర్ చేసిన పీఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షుడు దుంపల రవి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





జనతా ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన జనతా క్రికెట్ టోర్నమెంట్ సీజన్ -3 ఆదివారం ముగిసింది. ఈ టోర్నమెంట్ విజేత గా నిలిచిన ఎన్ బీ సీ సీ, ఖమ్మం, రన్నర్ గా నిలిచిన హసీనా 11 జట్లకు బహుమతులను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి అందించారు. కాగా మొదటి బహుమతి రూ. 30వేలను పీఎస్ఆర్ యూత్ నగర అధ్యక్షుడు దుంపల రవి స్పాన్సర్ చేశారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పీ ఎస్ ఆర్ టీం ఎల్లపుడూ ముందు ఉంటుందని ఈ సందర్భంగా దుంపల రవి పేర్కొన్నారు.

# సంక్రాంతి వచ్చింది సంబరాలు తెచ్చింది

**- లక్ష్య టాలెంట్ స్కూల్ లో**

**-అంబరాన్ని అంటిన సంక్రాంతి సంబరాలు.**



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

సంక్రాంతి వచ్చింది సంబరాలు తెచ్చింది అంటూ లక్ష్య టాలెంట్ స్కూల్ బాలబాలికలు సంక్రాంతి సంబరాలలో మునిగిపోయారు. వి య్యం బంజర లోని లక్ష్య టాలెంట్ స్కూల్ నందు సంక్రాంతి సంబ రాలను కనుల పండుగగా నిర్వహి ంచారు. గుడిసెలు, ఎడ్ల బండ్లు, సంక్రాంతి రంగవల్లులలో గ్రామీణ వాతావరణం, గ్రామీణ సంప్రదాయాలను నేటి తరానికి కళ్లకు కట్టినట్లుగా చూపించే విధంగా సంక్రాంతి గ్రామీణ శోభను పాఠశాల ఆవరణంలో చేసిన ఏర్పాట్లు అబ్బురపరిచాయి. బాల బాలికలు రైతన్న, హరిదాసు, గ్రామీణ సాంప్రదాయ వస్త్రదరణలు, అలంకరణలతో, రంగురంగుల రంగవల్లులతో సంక్రాంతి శోభ సంతరించుకుంది. పాఠశాల చిన్నారులు దేవత మూర్తుల వేషధారణలతో గొబ్బెమ్మల ముంగిట ఆటపాటలతో అలరించారు. ఆధునిక యుగంలో అంతరించి పోతున్న ఎడ్లబండ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల ఆటపాటలు ప్రదర్శించి నాటి గ్రామీణ వాతావరణ పండుగ వాతావరణ శోభను సృష్టించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామీణ సాంప్రదాయ రీతిలో తీర్చిదిద్ది గ్రామీణ కుటుంబ వాతావరణన్ని సృష్టించి నేటి తరానికి తెలిసేలా సంక్రాంతి సంబరాలను నిర్వహించిన లక్ష్య టాలెంట్ స్కూల్ ప్రిన్సిపల్ పాలగాని ఈశ్వర్ ని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను సిబ్బందిని పలువురు ప్రశంసిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు.

# నేడు కూసుమంచిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలు

**- హాజరు కానున్న మంత్రి పొంగులేటి**

**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**



నేడు (సోమవారం) తెల్లవారుజామున ఉదయం ఐదు గంటలకు కూసుమంచిలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భోగి వేడుకలు జరగనున్నాయి. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొంటారు. కావున పాలేరు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ దయాకర్ రెడ్డి తెలిపారు...

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు

**కల్లూరు జనవరి12(సూర్య న్యూస్)::**



పట్టణ కేంద్రంలో మెయిన్ రోడ్ అంబెద్కర్ విగ్రహం వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,వయనాడ్ పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపినారు.ఈ కార్యక్రమం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్లకుంట నరసింహ రావు,నాయకులు యాసా శ్రీకాంత్,దారా రంగా(వేణుగోపాస్వామి ఆలయ కమిటీ చైర్మన్),పెద్దబోయిన శ్రీను,కుంచాలా గురవయ్య,దారవత్ మోహన్ నాయక్,గుగులోత్ ప్రసాద్, రాజబోయినా శ్రీను, తోట సుబ్బారావు,భైర్ల కాంతారావు,పొన్నూరు వెంకటేశ్వరావు,బొల్లేపోగు రవి, లక్ష్మారెడ్డి, ఆయూబ్,చందు నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తరితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షులుగా బొర్రా నరసింహారావు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



భారతీయ జనతా పార్టీ ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సంస్థాగతంగా ప్రజాస్వామ్యబద్దంగా జాతీయ రాష్ట్ర ,జిల్లా మండలాధ్యక్షుల నియామకం చేస్తూ ఉంటుంది. దానిలో భాగంగా పెనుబల్లి మండల బిజెపి అధ్యక్షులుగా రెండవసారి బొర్రా నరసింహారావును నియమించారు. మండలంలో పార్టీని బలోపేతం చేస్తూ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నారని జిల్లా ,రాష్ట్ర పార్టీ ఆయనను తిరిగి నియామకం చేశారు. ఈ సందర్భంగా బొర్రా నరసింహారావు మాట్లాడుతూ రెండవసారి తన మీద నమ్మకంతో ,విశ్వాసంతో తిరిగి నియమించడం సంతోషంగా ఉందన్నారు. మండలంలో పార్టీ అభివృద్ధికి మరింత ఉత్సాహంతో పనిచేస్తానని అన్నారు. రెండవసారి నియామకం చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లకు ధన్యవాదాలు తెలియజేసారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులుఇవి రమేష్, పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వర రావు, జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు, నియోజకవర్గ కన్వీనర్ భాస్కర్ణి వీరంరాజు లకు ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి- పీ అర్ టీ యు



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న జిపిఎఫ్, సరెండర్ లీవ్, టి ఎస్ జి ఎల్ ఐ లతో పాటు రిటైర్ అయిన ఉపాధ్యాయుల గ్రాట్యుటీ మరియు ఇతర అన్ని రకాల బెనిఫిట్స్ ను తక్షణమే విడుదల చేయాలని పి ఆర్ టి యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు డి. వెంకటేశ్వరరావు బి. రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సత్తుపల్లిలో జరిగిన పిఆర్టియు ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని ప్రసంగించారు. ఆర్థిక ఇబ్బందులతో ఉన్న ఉపాధ్యాయులకు మరియు రిటైరైన ఉపాధ్యాయులకు వారికి రావలసిన అన్ని రకాల బెనిఫిట్స్ ను తక్షణమే విడుదల చేయాలన్నారు.సంక్రాంతి కానుకగా పెండింగ్ డి ఏ లను ప్రకటించాలన్నారు. ప్రజా ప్రభుత్వ ములో ఉద్యోగ ఉపాధ్యా యులకు అన్ని కార్పొరేట్ ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యేట్లు హెల్త్ కార్డులను అందజేయాలన్నారు. మెడికల్ బిల్లులను ఐ ఎఫ్ ఎమ్ ఎస్ విధానములో కాకుండా ఏస్ టీ ఓ ల ద్వారా చెల్లింపులు జరిగేట్లు ఉత్తర్వులు ఇవ్వాలన్నారు 2023 జులై నుండి 50 శాతం ఫిట్మెంట్ తో పి అర్ సి ని ప్రకటించాలన్నారు. సి పి ఎస్ ను రద్దు పరచాలన్నారు. కేజీబీవీ ఆశ్రమ సింగరేణిలలో పనిచేస్తున్న సి ఆర్ టి లకు మినిమం టైం స్కేల్ ఇవ్వాలన్నారు. నెలకు 398/- రూపాయల వేతనముతో పనిచేసిన ఉపాధ్యాయులకు నేషనల్ ఇంక్రిమెంట్స్ మంజూరీ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కు ఇళ్ల స్థలాలు మంజూరీ చేయాలన్నారు. సమావేశంలో పి అర్ టీ యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బజ్జూరి వెంకటేశ్వరరావు సంగమేశ్వర రావు రాష్ట్ర కార్యదర్శులు బానోతు శ్రీనివాసరావు భూక్య శ్రీనివాసరావు జిల్లా బాధ్యులు మరియు మండల బాధ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ముగ్గులు

## -సంక్రాంతి వైభవంగా జరుపుకోవాలి ఐదవ వార్డ్ కౌన్సిలర్: మాదినేని సునీత

## -ఐదో వార్డులో ఘనంగా ముగ్గుల పోటీలు





**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
వైరాలోని షిరిడి సాయిబాబా మందిరం దగ్గర ఐదవ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మందిరం దగ్గర మహిళలకు ముగ్గులు పోటీలు రంగ రంగ వైభవంగా నిర్వహించారు ఈ పోటీలకు మహిళల నుంచి విశేష స్పందన లభించింది మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు పోటీలో పాల్గొన్న ప్రతి మహిళకు బహుమ తులను శ్రీమాన్ మెటల్ జనరల్ స్టోర్స్ వారు అందించారు. మొదటి బహుమతి రూ 3116లు రాయల కృపారుడు రెండో బహుమతి రూ 2116లు రంగ సత్యనారాయణ వాసవి దంపతులు మూడో బహుమతిని రూ 1516 తల్లపురెడ్డి కృష్ణారెడ్డి అందించారు కన్సోలేషన్ బహుమతులను మిట్టపల్లి శ్రీనివాసరావు క్లాత్ స్టోర్స్ మిట్టపల్లి జగన్ మోహన్ రావు లక్ష్మీ దంపతులు అందించారు అనంతరం ఐదవ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత మాట్లాడుతూ తెలుగు మహిళల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రత్యేకగా రంగవల్లికలు నిలుస్తాయని మహిళలు సంక్రాంతి సంబరాన్ని తలపించేలా ముగ్గులు వేశారని సంక్రాంతి పండుగ అనగానే రంగులు పతంగులు ముగ్గులు గంగిరెద్దులు గొబ్బెములు హరిదాసులతో తెలంగాణ సాంప్రదాయ సంక్రాంతిని అంగరంగ వైభవంగా ప్రజలం దరూ జరుపుకోవాలని అన్నారు సంపదకు ఆదిదేవత లక్ష్మీదేవిని తెల్లవారు జాముని ప్రతి వీధిలోకి వస్తుందని ఏంటే ముందు అయితే శుభ్రంగా తుడిచి కల్లాపు జల్లి ముగ్గు వేసి ఉంటుందో ఆ ఇంట్లోకి లక్ష్మీదేవి ప్రవేశిస్తుందని అంటారని అన్నారు.

ఆయురారోగ్యాలతో ధనధాన్యాలతో సుఖశాంతులతో ఇంటిని నింపుతుందని విశ్వసిస్తారని అన్నారు అందుకే తెల్లవారుజామున ముగ్గు వేసిన ఇంట్లోకి క్రిమి కీటకాలు రావని అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను నేటి మహిళలు యువత ముందుకు తీసుకెళ్లాలని ఆమె అన్నారు.బహుమతులను ఐదవ వార్డ్ కౌన్సిలర్ మాదినేని సునీత సాయిబాబా మందిరం చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు కోశాధికారి లగడపాటి బోస్ రంగ సత్యనారాయణ వాసవి దంపతులు మిట్టపల్లి జగన్మోహన్ రావు లక్ష్మీ దంపతులు రాయల జగదీష్ అన్నపూర్ణ దంపతులు పుప్పాల అనంతరామయ్య నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని లక్ష్మణరావు బహుమతులను అందించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన

## :ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ - పువ్వాళ్ళ దుర్గాప్రసాద్



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**
వైరా ఎమ్మెల్యేమాళోత్ రాందాస్ నాయక్ చేతుల మీదగా ముఖ్యమంత్రి సహాయనిధి లబ్ధిదారులకు సుమారు వైరా నియోజకవర్గంలోని ఐదు మండ లాలకు వైరా టౌన్ నందు 9,19,000 రూపాయల విలువగల 26 చెక్కులు అందించడం జరిగింది, వైరా రూరల్ నందు 12, 63, 500 రూపాయలు విలువగల 34 చెక్కులను అందించడం జరిగింది, కొణిజర్ల మండలం నందు 19,82,500 రూపాయల విలువగల 64 చెక్కులను అందించడం జరిగింది, ఏన్కూర్ మండలం నందు 16,58,500 రూపాయల విలువగల 49 చెక్కులను అందించడం జరిగింది, సింగరేణి మండలం నందు 12,68,000 రూపాయల విలువ గల 42 చెక్కులను అందించడం జరిగింది, జూలూరుపాడు మండలం నందు 6,89,500 రూపాయల విలువగల 24 చెక్కులను అందించడం జరిగింది అదర్స్ కు ఇంకో చెప్పు 30,000 వేల రూపాయల చెక్కును అందించడం జరిగింది మొత్తంగా నియోజక వర్గంలో 78,11,000 విలువగల 240 చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నా యక్ మాట్లాడుతూ. పేద ప్రజలు అనారోగ్యా నికి గురై వివిధ ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి చేదోడు వాదోడుగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం సహాయ నిధి నుంచి ఎంతో కొంత ఆర్థిక సహాయం కింద ఈ సహాయాన్ని అందించడం జరుగుతుంది సహాయం మీ అందరికీ ఆర్థిక ఉపశమనాన్ని ఇస్తుందని ఆకాంక్షిస్తున్నాను... ఈ కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల లబ్ధిదారులు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# క్రీస్తు ప్రేమలో జీవించండి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 12 :**
క్రీస్తు ప్రేమలో జీవిస్తున్న వారికి అన్ని కోరికలు నెరవేరతాయని ఖమ్మం బిషప్ సగిలి ప్రకాష్ అన్నారు .కల్లూరు మండల పరిధిలోని చిన్న కోరుకొండి లో ఆదివారం మూడవ లూర్దు మాత గ్రోటో ప్రతిష్ట మహెూత్సవ మూడు రోజులు పాటు జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని బోధించారు. దేవుని విశ్వాసములో బలపడినట్లయితే ఆర్థికంగా ఆధ్యాత్మికంగా అభివృద్ధి పొందుతారని పేర్కొన్నారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకున్నట్లయితే దేవుడు వారిని అన్ని విధాలుగా కాపాడుతాడని వివరించారు. ప్రతి ఒక్కరి విలువల్లో మార్పు రావాలని క్రైస్తవులను కోరారు ప్రతి క్రైస్తవ కుటుంబాలు సమాజంలో ఆదర్శంగా ఉండాలని కుటుంబాలను కోరారు. పాపుల మనసు మార్చేది ప్రత్యేక ప్రార్ధనలు అని అన్నారు ఇతరులకు సహాయపడినప్పుడే అలాంటి వారిని దేవుడు ఆలకిస్తారని అన్నారు ఈ సందర్భంగా ఖమ్మం పీఠాధిపతులు సగిలి ప్రకాష్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి .ఈ కార్యక్రమంలో మత గురువులు జోజి బాబు, విజయ్ కుమార్, రాజేష్, సురేష్, జోజి ,గురువులతో పాటు కన్యాస్త్రీలు, ఉపదేశకులు, యువతీ, యువకులు ,సంఘ పెద్దలు సంఘస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే చేతుల మీదుగా 5వ తరగతి కామన్ ఎంట్రెన్స్ పరీక్ష కోసం పోస్టర్ ఆవిష్కరణ



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జనవరి 12**
ఎమ్మెల్యే రాగమయి చేతుల మీదుగా ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి మూడు గురుకులాలు కల్లూరు సాంఘిక సంక్షేమ పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ కనకదుర్గ అడవి మల్లెల ప్రిన్సిపల్ విజయ్ కుమారి సత్తుపల్లి బాలురు పాఠశాల ప్రిన్సిపల్ దేవజ్యోతి స్టాప్ సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల గురుకులాల బాలురు బాలికల పాఠశాలల ప్రిన్సిపాల్స్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తిదాయకం స్వామి వివేకానంద:

## బిజెపి జిల్లా నాయకులు గ ఉపేందర్ రెడ్డి...



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**
ఇనుప కండరాలు,ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం ఉన్న యువత దేశానికి అవసరమని తన బోధనలతో యువతలో స్ఫూర్తిని నింపిన మహెూన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని బిజెపి జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు.కూసుమంచి మండల కేంద్రంలో ఆదివారం స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధైర్యం,ఆత్మవిశ్వాసంతో సాదించలేనిధి ఏమి లేదని యువతలో శక్తిని,ఆత్మస్థైర్యాన్ని నింపి దేశ భవిష్యత్తుని మార్చే శక్తి యువతకే ఉందని చాటి చెప్పి చైతన్య పరచిన స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని కొనియాడారు.నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఉపేందర్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో గుండా విజయ్ పాల్ రెడ్డి,,పిట్టల వేణు,సామాజిక సేవకులు, రైల్వే ఉద్యోగి దాసోజు రవీంద్ర నాథ్ ఠాగూర్,స్థానికులు గోవింద వెంకట్, కొక్కిరేణి నరేష్,విక్రమ్,తదితరులు పాల్గొన్నారు.

# రిటైనింగ్ వాల్ నిర్మాణ భూసేకరణ ప్రాధాన్యతతో పూర్తి చేయాలి.....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పనుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
మున్నేరు నది కిరువైపులా రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు అవసరమైన భూమి సేకరణకు ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో  జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, సంబంధిత రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులతో మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ, భూసేకరణ పనుల పురోగతిపై సమీక్షించారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి అవసరమైన భూ సేకరణ వివరాలను, నిర్మాణ పురోగతిని అధికారులు మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మున్నేరు నదీ తీరం వెంబడి రూ. 690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిర్ణయించిందని, రెండు వైపులా గోడ నిర్మాణానికి ప్రస్తుత అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమి నందు 5.1 కిలో మీటర్లు రూరల్ మండలం వైపు, 1.7 కిలో మీటర్ల ఖమ్మం అర్బన్ వైపు నిర్మించవచ్చని అన్నారు.మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం , భూ సేకరణపై పురోగతి వివరాలను ప్రతి రోజూ తెలియజేయాలని అన్నారు. మున్నేరు నది వద్ద క్లియర్ గా ఉన్న 8 కిలో మీటర్ల మేర ట్యాగింగ్ చేయాలని, ఫీల్డ్ లో పెద్ద ఎత్తున అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి సేకరించాల్సిన ప్రైవేట్ భూముల యజమానులతో చర్చించి సదరు భూములను వెంటనే స్వాధీనం చేసుకునే దిశగా తహసిల్దార్ చర్యలు తీసుకోవాలని అన్నారు. జనవరి 15 నుంచి భూ సేకరణ పురోగతిని ప్రతి రోజూ పర్యవేక్షిస్తానని మంత్రి అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి పురోగతి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. జూలై 15 నాటికి రిటైనింగ్ వాల్ నిర్మా ణం పూర్తి చేసేందుకు రోజువారి పనుల పుగతితో షెడ్యూల్ రూపొ ందించి జనవరి 16 నాటికి సమర్పించాలన్నారు.  ప్రభుత్వ భూములలో రిటైనింగ్ వాల్ నిర్మాణం జరిగే లోపు భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యేలా ప్రాధాన్యతతో రెవెన్యూ అధికారులు పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో ఇర్రిగేషన్ ఎస్ఇ వెంకటేశ్వర రావు, ఇఇ అనన్య, ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రాంతి జూనియర్ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు!



**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**
 ఠాగూర్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో క్రాంతి జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ముగ్గులు వేసి ముగ్గుల పోటీలను ప్రారంభిఒచారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర ్మంలో సంక్రాంతి రవి కుమార్, మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను, పరిరక్షిస్తూ భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని,భారతదేశంలో కులమతాలకు అతీతంగా పేద,ధనిక, బేధంలేకుండా జరుపుకునే అత్యంత ప్రముక మైన పండుగ అని అదేవిధంగ ఈ పండుగ భౌగోళికపరంగా సూర్యుని మార్పునికూడా సూచిస్తుందని అన్నారు. ముగ్గులు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థలు చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, అధ్యాపకులు చైతన్య, లత, ధనమ్మ, ఎన్. ఎస్. ఎస్ పి.ఓ లింగారావు, కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు, అధ్యాపకులు వేణు, మజీదు, రాము, నరేంద్ర, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# భూ వివాదాల పరిష్కారానికి కృషి .....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-రెవెన్యూ, అటవీ భూముల సరిహద్దు వివాదాల పరిష్కారానికి చర్యలు**
**-ప్రభుత్వ భూములలో మైనింగ్ పట్ల నివేదిక అందించాలి**
**-నూతన చట్టానికి రూపొందించే రూల్స్ పై సలహాలు అందించాలి**
**-రెవెన్యూ , అటవీ భూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ, -ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాలపై రెవెన్యూ అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రెవెన్యూ, అటవీ భూ వివాదాల పరిష్కారానికి కార్యాచరణ చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.ఆదివారం మంత్రి, ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ లోని తన నివాసంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రెవెన్యూ, అటవీ శాఖ అధికారులతో రెవెన్యూ , అటవీభూములలో ఉన్న సమస్యల పరిష్కారం, రెవెన్యూ ప్రైవేట్ వ్యక్తుల మధ్య ఉన్న భూ వివాదాల పై సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రభుత్వం పంపిణీ చేసిన అసైన్మెంట్ పట్టాలలో గత 40 సంవత్సరాలుగా క్షేత్ర స్థాయిలో రైతులు సాగు చేస్తున్నారని, రైతులకు ఉన్న భూ సమస్యలు రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో పని చేసి పరిష్కరించాలని అన్నారు. భూముల సర్వే కోసం అవసరమైతే అధునాతన సామాగ్రిని సైతం అందుబాటులోకి తెస్తామని మంత్రి అన్నారు. జిల్లాలోని ప్రతి నియోజక వర్గంలో ఒక గ్రామాన్ని ముందస్తుగా పైలెట్ క్రింద ఎంపిక చేసుకుని అక్కడ రెవెన్యూ, అటవీ సమస్యల భూ వివాదాల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని మంత్రి అన్నారు. అటవీ భూములకు సంబంధించి సరిహద్దు వద్ద అధునాతన పరికరాలతో సర్వే చేపట్టి పక్కాగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 15 సర్వే నెంబర్ లలో 1500 ఎకరాలు రెవెన్యూ, అటవీ భూముల బౌండరీ సమస్య ఉందని, దీనిని సర్వే ద్వారా పరిష్కారం కోసం చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో ముందుగా ఒకే దగ్గర ఉన్న సర్వే నెంబర్ లలో సర్వే చేయాలని అన్నారు.  విదేశాలలో ఉన్న వ్యక్తులు కూడా తమకు భూమి ఉందని చెబుతున్నారని, అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి భూములు ఎవరి దగ్గర ఉన్నాయి వంటి వివరాలను పక్కాగా సేకరించాలని అన్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ భూముల ఆక్రమణలపై నివేదిక అందించాలని అన్నారు. జిల్లాలో మైనింగ్ క్వారి కోసం రెవెన్యూ భూములు ఎక్కడ కేటాయించారు, ప్రభుత్వానికి వస్తున్న ఆదాయం వంటి అంశాలపై నివేదిక పరిశీలించాలని మంత్రి జిల్లా కలెక్టర్ కు సూచించారు. అధికారికంగా ఇచ్చిన మైనింగ్ అనుమతుల కంటే క్షేత్ర స్థాయిలో అదనంగా అక్రమంగా నడుస్తున్నాయని, వీటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, క్వారీల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం నష్టపరిచే వారిపై చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం రూరల్ మండలంలో లీజు సమయం ముగిసిన ప్రభుత్వ భూములలో మైనింగ్ క్వారీలు మూసివేసి పనికి వచ్చే భూముల వివరాలతో కలెక్టర్ కు నివేదిక అందించాలని,



అక్కడ పేదలకు ఇండ్ల నిర్మాణం లేదా సదరు భూములను ప్రభు త్వానికి ఆదాయం వచ్చే విధంగా ప్రణాళి కలను రూపొందిస్తామని మంత్రి తెలిపారు. నూతన రెవెన్యూ చట్టానికి సంబంధించి నిబంధనలను సిద్ధం చేస్తున్నామని, క్షేత్రస్థాయిలో భూ సమస్యల పరిష్కారానికి ఉపయోగంగా ఉండే విధంగా రూల్స్ ఏర్పాటు గురించి అధికారులు తమ సలహాలను అందజేయాలని మంత్రి తెలి పారు.   సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, జిల్లా లో దాదాపు లక్షన్నర ఎకరాల అటవీ భూమి ఉందని, వీటిలో కొన్ని సర్వేల్లో సమస్యలు ఉన్నాయని తెలుపుతూ ప్రాంతాలవారీగా, సర్వే వారీగా ఉన్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొని వచ్చారు.

రెవెన్యూ, అటవీ అధికారులు సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి  సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఆర్డీవో లు, నరసింహారావు, రాజేందర్, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అర్బన్, రూరల్ తహసీల్దార్లు రవికుమార్, రాంప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోడి పందాలు స్థావరాల పసిగట్టేందుకు డ్రోన్ కెమెరాలు

## -కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు: పోలీస్ కమిషనర్





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
కోడి పందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హెచ్చరించారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో కోడి పందాలను నివారించే దిశగా పోలీసులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా ఈరోజు జిల్లా సరిహద్దుల్లో టాస్క్ ఫోర్స్ బృందాలు మూడు డ్రోన్ కెమెరాలు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే కోడిపందేలను నియంత్రించేందుకు డివిజన్, మండల, గ్రామస్థాయిలో టీమ్లను ఏర్పాటు చేసి నిలువరించేలా పకడ్బందీగా ప్రణాళికలు రూపొందించి నట్లు చెప్పారు. ఖమ్మం కమిషనరేట్ పరిధిలో కోడిపందేలు, జూదం జరుగుతున్నాయని సమాచారం అందిన వెంటనే అక్కడకు వెళ్లి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామని అన్నారు. అదేవిధంగా కోడిపందేలు, జూదం నిర్వహణకు తోటలు, భూములు, గెస్ట్ హౌస్ లు ఇచ్చి ప్రోత్సహించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని ఆదేశించామని అన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా కోడి పందెలు, బెట్టింగ్, పేకాట శిబిరాలపై దాడులు చేసి కేసులు నమోదు చేయాలన్నారు. గత సంవత్సరంలో కోడిపందేలు నిర్వహించిన వారిని, కత్తులు కట్టే వారిని గుర్తించి బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కోడిపందేల నిర్వహణ నిషేధంపై గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నామని అన్నారు.

# బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా జుబ్బురు రమేష్ నియామకం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికలపై తీవ్రమైన దృష్టి పెట్టడంతో గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతం చేసేందుకు నూతనంగా మండల అధ్యక్షుడిని నియమిస్తూ ప్రకటన విడుదల చేసింది. అన్నపురెడ్డిపల్లి బిజెపి పార్టీ మండల అధ్యక్షులుగా జుబ్బూరు రమేష్ ను నియమించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు ఆదివారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో మండల అధ్యక్షులుగా నియామకం చేసినందుకు రాష్ట్ర- జిల్లా నాయకులకు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో బిజెపి పార్టీని బలోపేతం చేయటమే తన లక్ష్యమన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా ప్రతి గ్రామంలో ఎగురుతుందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలకు అన్నివేళల అండగా ఉంటూ సమస్యలపై పోరాడుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన నాటినుండి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సమయం గడుపుతోందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో వివేకానందా పుట్టినరోజు వేడుకలు





**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్య ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు, కమరతపు భానుచందర్ ప్రోత్సాహంతో, డాక్టర్ డి కిరణ్ కుమార్ సహకారంతో దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద 162 వ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి, యువతకు ఎస్సే రైటింగ్ నిర్వహించి అందులో ప్రథమ, బహుమతి, ద్వితీయ బహుమతి అందజేసారు . అలాగే స్వామి వివేకానంద గురించి అవగాహన నిర్వహించారు. అనంతరం ర్యాలీ, మొక్కలు నాటడం అదేవిధంగా కళాశాలలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద పరిశుభ్రం చేయడం ఆయన ఆశయాలను నెరవేరుస్తామని యువత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సహకరించినందుకు నెహ్రూ యువ కేంద్ర వారు డాక్టర్ డి కిరణ్ కుమార్ కి సన్మానం చేసారు. శిరీష, మౌనిష,సంజన,ప్రసన్న,రవి,నవీన్, త్రివేణి,పవన్, కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) –** రామకృష్ణ సేవా సమితి అధ్యక్షురాలు దమయంతి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 162వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.. స్థానిక రామకృష్ణ మఠం ఆవరణలో వారి విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు మాట్లాడుతూ భారత దేశ ఔన్నత్యాన్ని, సర్వమత సమ్మేళనాన్ని దశ దిశలా వ్యాపింప చేసిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని, అతని అడుగుజాడల్లో నేటి యువత నడవాలని వారి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలుపుతూ యువకులకు యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. భారతదేశం గర్వించదగ్గ మహోన్నత వ్యక్తులు స్వామి వివేకానంద ఒకరిని నేటి యువత అతను ఆదర్శ ప్రాయుడని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ కాంతారావు, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, పార్థసారథి, సుబ్బరాజు, రాంబాబు, రామరాజు, తదితరులతో పాటు మారుతి నర్సింగ్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జమలాపురం వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని దర్శించుకున్న పొంగులేటి మాధురి





**ఎర్రుపాలెం,సూర్య మేజర్ న్యూస్:–**
తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన స్వయంభు జమలాపురం శ్రీవెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సతీమణి పొంగులేటి మాధురి దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, సిబ్బంది ఆమెకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాల అందజేసి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై, నియోజకవర్గ ప్రజలపై మండల ప్రజలపై ఉండాలని,అన్ని రంగాలలోరాష్ట్ర అభివృద్ధి జరగాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం తక్కెళ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లలితా పరమేశ్వరి రాజ రాజేశ్వరి అమ్మవారి ఆలయంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆమెకు అమ్మవారి శేష వస్త్రము, పసుపు,కుంకుమలు అందించారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు, డీసీసీబీ డైరెక్టర్ ఐలూరి వెంకటేశ్వర్రెడ్డి,రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రెటరీ యరమల రామచంద్రా రెడ్డి,టెలికాం అడ్వైసర్ కమిటీ మెంబర్ అమర వాది సత్యనారాయణ రెడ్డి,మాజీ జడ్పీటీసీ అంకసాల శ్రీనివాసరావు, ఎర్రుపాలెం సొసైటీ అధ్యక్షులు మూల్పూరి శ్రీనివాసరావు,మాజీ సర్పంచ్ మొగిలి అప్పారావు,కృష్ణార్జున రాజు,బుర్రా నారాయణ, నన్నపనేని రామారావు, బొగ్గవరపు శ్రీనివాసరావు, మురళీ,కూరపాటి సుందరమ్మ, కోటేశ్వరరావు,మాజీ ఎంపీటీసీ కూరపాటి యశోద,చెరుకూరి కోటేశ్వరరావు,ముంగి ఊబయ్య,మధిర నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీలు కూరపాటి సంగీత రమేష్, ప్రవీణ్ కుమార్,రజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తలుపుల విజయబాబు,ఐలూరి రవీందర్ రెడ్డి,తలపురెడ్డి వెంకటరెడ్డి,శీలం మాధవరెడ్డి,కర్నాటి వెంకటేశ్వర్ రెడ్డి,శీలం చిన్నరామిరెడ్డి,కూరపాటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు శుభోదయం హై స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–**
స్థానిక శుభోదయం హై స్కూల్ లో 20 ఏళ్ల క్రితం పదవ తరగతి చదివిన విద్యార్థులందరూ ఒకచోటకు చేరి సందడి చేశారు. 2004-05 లో వీరు శుభోదయం హై స్కూల్ లో చదివి తీపి జ్ఞాపకాలను మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య ఒకరినొకరు కలుసుకొని సాధక బాధకాలను చెప్పుకున్నారు. అంతేకాకుండా ఆనాటి రోజుల్లో తమకు విద్యార్థులు నేర్పించిన అధ్యాపకులను సైతం ఘనంగా సత్కరించారు. ఇల్లందు పట్టణంలో చదివి వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ అందరం కలిసి ఒకరోజు గడపాలన్న ఉద్దేశంతో ఆదివారం కలిసి లంచ్ కూడా ఏర్పాటు చేసుకున్నారు.

సూర్య www.suryaa.com

సోమవారం 13 జనవరి 2025

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తింపచేయాలి

## - పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి ....
## - మున్సిపాలిటీ పరిధిలో పేదలకు జాబ్ కార్డ్ అందరికీ ఇవ్వాలి
## - రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ(ఎం) డిమాండ్

వైరాసూర్యమేజర్ న్యూస్ః



మున్సిపాలిటీ పరిధిలో ఉన్న పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలో పేదలకు వర్తించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సంవత్సరానికి 12 వేల రూపాయలు వర్తింపచేయాలని లిసిపిఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, సిపిఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ సిపిఐ (ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వైరా మున్సిపాలిటీలో దాదాపు నాలుగు వేల కుటుంబాలు పేదరికంలో ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే అవకాశం లేకుండా ఉందని దీనివల్ల తీవ్ర అన్యాయం జరిగే అవకాశం ఉందిని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వైరా మున్సిపాలిటీ మొత్తం కూడా వ్యవసాయ ఆధారిత ప్రాంతం గ్రామీణ ప్రాంతాలతో కూడుకొని ఉందని గ్రామీణ మున్సిపాలిటీ పరిధిలో ఇప్పటికే పేదలకు ఉపాధి హామీ కోల్పోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పేదలందరికీ సంవత్సరానికి 12 వేల రూపాయలు అందిస్తామని హామీ ఇచ్చి అమలకు వచ్చేసరికి మున్సిపాలిటీ పరిధిలో పేదలకు వర్తించకుండా నిర్ణయం చేయటం సరైనది కాదని బోడిపూడి భవనంలో ఈరోజు జరిగిన మీడియా సమావేశంలో అన్నారు ప్రభుత్వం తన ఆలోచనని మార్చుకొని మునిసిపాలిటీ పరిధిలో పేదలకు కూడా 12 వేల రూపాయల ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తించే విధంగా చర్యలు చేపట్టాలని, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి, మున్సిపాలిటీ పరిధిలో ఉపాధి హామీ పనులు పేదలకు కల్పించే విధంగా ప్రజలందరికీ ఉపాధి హామీ జాబ్ కార్డులు ఇప్పించేందుకు చొరవ చూపాలని, లేనిపక్షంలో సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలకు సిద్ధమవుతామని వారు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం సాధించడం కోసం పేదలంతా కలిసికట్టుగా పోరాటాలకు సిద్ధం కావాలని వారు కోరారు.

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో డేర్ కళాశాలలో స్వామి వివేకానంద 162 వ జన్మదిన వేడుకలు

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి భూక్య ప్రవీణ్ సింగ్ ఆదేశాల మేరకు, కమరతపు భానుచందర్ ప్రోత్సాహంతో, డాక్టర్ డి.కిరణ్ కుమార్ సహకారంతో ఖమ్మం జిల్లా రూరల్ మండలం నందుగల దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాలలో స్వామి వివేకానంద 162 వ పుట్టినరోజు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేయడం ఆ తరువాత యువతకు ఎస్సే రైటింగ్ నిర్వహించి అందులో ప్రథమ బహుమతి ద్వితీయ బహుమతి అందజేయడం జరిగింది. స్వామి వివేకానంద గురించి అవగాహన సదస్సు నిర్వహించి ర్యాలీ నిర్వహించారు మొక్కలు నాటడం అదేవిధంగా కళాశాలలో గల సరస్వతి దేవి విగ్రహం వద్ద పరిశుభ్రం చేయడం ఆయన ఆశయాలను నెరవేరుస్తామని యువత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సహకరించినందుకు నెహ్రూ యువ కేంద్ర వారు డాక్టర్ డి కిరణ్ కుమార్ కు సన్మానం చేయడం జరిగింది. శిరీష, మౌనిష,సంజన,ప్రసన్న,రవి,నవీన్, త్రివేణి,పవన్ కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు

# "నేడే భోగి" పండుగ

## -భోగి పండుగ విశిష్టత..

వైరాసూర్యమేజర్ న్యూస్ః







పెద్ద పండుగగా జరుపుకునే మూడు రోజుల సంక్రాంతి పండుగలో మొదటిరోజును మనం భోగి పండుగగా జరుపుకుంటాం. దక్షిణాయనంలో సూర్యుడు రోజు రోజుకి భూమికి దక్షిణం వైపుగా కొద్ది కొద్దిగా దూరమవుతూ దక్షిణ అర్ధగోళంలో భూమికి దూరం అవడం వలన భూమిపై బాగా చలి పెరుగుతుంది. ఈ చలి వాతావరణాన్ని తట్టుకునేందుకు ప్రజలు సెగ కోసం భగ భగ మండే చలి మంటలు వేసుకునేవారు, ఉత్తరాయణం ముందురోజుకి చలి విపరీతంగా పెరగడం ఈ చలిని తట్టుకునేందుకు భగ భగ మండే మంటలు, దక్షిణాయనంలో ప్రజలు తాము పడిన కష్టాలను, బాధలను అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ రాబోయే ఉత్తరాయణంలో సుఖసంతోషాలను ఇమ్మని కోరుతూ వేసే మంటలు భోగి మంటలు అంటారని మన అందరికి తెలిసింది. మరైతే ఈ పండుగ రోజున భోగి మంటలు ఎందుకు వేస్తారో వాటి పురాణం మరియుశాస్త్రీయ కారణాలు" తెలుసుకుందాం..భుగ్" అనే సంస్కృత పదం నుండి భోగి అనే పదం వచ్చింది. భోగం అంటే సుఖం. పూర్వం ఈ దినమే శ్రీ రంగనధాస్వామి లో గోదాదేవి లీనమై భోగాన్ని పొందిందని దీని సంకేతంగా భోగి పండగ ఆచరణలోకి వచ్చిందనేది మన పురాణ గాద.. శ్రీ మహా విష్ణువు వామన అవతారం లో బలి చక్రవర్తిని పాతాళం లోకి తొక్కిన పురాణ గాద మనందరికీ తెలిసిందే అయితే తరువాత బలి చక్రవర్తికి పాతాళ రాజుగా ఉండమని, ప్రతి సంక్రాంతికి ముందురోజునపాతాళం నుండ ి భూలోకానికివచ్చిప్రజల్ని ఆశిర్వదించమని వరమివ్వడం జరిగిందట. బలిచక్రవర్తి రాకను ఆహ్వానించడానికి భోగి మంటలు వేస్తారని మన పురాణాలలో చెప్పబడింది. కృష్ణుడు ఇంద్రుడికి ఒక పాఠం నేర్పుతు గోవర్ధన పర్వతం ఎత్తిన పవిత్రమ్కెన రొజు ఇదే. శాపవశంగా పరమేశ్వరుని వాహనమయిన బసవన్నని భూమికి పంపించి ర్కెతుల పాలిట దైవాన్ని భూమికి దిగి వచ్చిన రొజు ఇదే అనేవి కూడా పురాణాల గాద.సాదారణంగా అందరు చెప్పేది, ఇది చలి కాలం కనుక వెచ్చదనం కోసం మంటలు వేస్తారని. కానీ నిజానికి భోగి మంటలు వెచ్చదనం కోసం మాత్రమే కాదు, ఆరోగ్యం కోసం కూడా. ధనుర్మాసం నేలంతా ఇంటి ముందు పెట్టిన గొబ్బెమ్మలను పిడకలుగా చేస్తారు. వాటినే ఈ భోగి మంటలలో వాడుతారు.దేశిఆవు పేడ పిడకలనికాల్చడంవలనగాలి శుద్ధి అవుతుంది.సుక్ష్మక్రిములు నశిస్తాయి.ప్రాణవాయువు గాలిలోకి అధికంగా విడుదల అవుతుంది. దాని గాలి పీల్చడం ఆరోగ్యానికి మంచిది. చలికాలం లో అనేక వ్యాదులు వ్యాపిస్తాయి. ముఖ్యంగా శ్వాసకు సంబంధించిన అనేక రోగాలు పట్టి పిడిస్తాయి. వాటికి ఔషదంగా ఇది పని చేస్తుంది. భోగి మంటలు పెద్దవిగా రావడానికి అందులో రవి, మామిడి, మేడి మొదలైన ఔషద చెట్ల బెరడ్లు వేస్తారు. అవి కాలడానికి ఆవు నెయ్యని వేస్తారు. అగ్ని హోత్రంలో వేయబడిన ప్రతి 10 గ్రాముల దేశి ఆవు నెయ్యి నుంచి 1 టన్ను ప్రాణవాయువు (ఆక్సిజన్) ను విడుదల చేస్తుంది.ఈ ఔషద మూలికలు ఆవు నెయ్యి, ఆవు పిడకలని కలిపి కాల్చడం వలన విడుదల అయ్యే గాలి అతి శక్తివంతమైంది. మన శరీరం లోని 72,000 నడులలోకి ప్రవేశించి శరీరాన్ని శుభ్ర పరుస్తుంది. ఒకరికి రోగం వస్తే దానికి తగిన ఔషదం ఇవ్వవచ్చు, అదే అందరికి వస్తే అందరికి ఔషదం సమకూర్చడం దాదాపు అసాధ్యం. అందులో కొందరు వైద్యం చెయించుకొలేని పేదలు కూడా ఉండవచ్చు ఇదంతా ఆలోచించిన మన పెద్దలు అందరు కలిసి భోగి మంటల్లో పాల్గొనే సంప్రదాయాన్ని తెచ్చారు. దాని నుండి వచ్చే గాలి అందరికి ఆరోగ్యాన్ని ఇస్తుంది. కులాలకు అతీతంగా అందరు ఒక చోట చేరడం ప్రజల మద్యన దూరాలను తగ్గిస్తుంది, ఐక్యమత్యాని పెంచుతుంది. ఇది ఒకరకంగా అగ్ని దేవుడికి ఆరాధనా, మరోరకంగా గాలిని శుద్ధి చేస్తూ వాయుదేవునికి ఇచ్చే గౌరవం కూడా.కాని మనం ఫాషన్, సృజనాత్మకత పేరుతో రబ్బరు టైర్లను పెట్రోలు పోసి తగల బెట్టి, దాని విష వాయువులను పిలుస్తూ, కాలుష్యాన్ని చేస్తూ మన ఆరోగ్యాన్ని తగలేసుకుంటున్నాం. పర్యావరణాన్ని నాశనం చేస్తునం. ఉన్న రోగాలే కాక కొత్త రోగాలని తెచ్చుకుంటున్నాం. ఇక భోగి మంటల్లో పనికిరాని వస్తువులని కాల్చండి అని వింటుంటాం. పనికి రాణి వస్తువులు అంటే ఇంట్లో ఉండే ప్లాస్టిక్ కవర్లు, వైర్లు లాంటివి కావు. ఇక్కడ మనం చరిత్రకి సంబంధించిన ఒక విషయం గుర్తుకు తెచుకోవాలి. మన భారతదేశం లో ఉన్న జ్ఞాన సంపదను నాశనం చేస్తే కాని భారతదేశాని ఆక్రమించుకోలేమనుకున్న బ్రిటిషు దండుగులు,



భోగి మంటల్లో పాత సామాన్లు తగల బెట్టాలనే నెపంతో అమాయక ప్రజలు ఎన్నో వందల సంవత్స రాలుగా వారసత్వంగా కాపాడుకుంటూ వస్తున్నఅతి ప్రాచిన తాళపత్ర గ్రంధాలను భోగి మంటల్లో వేసి కల్పించేసారు.

నిజానికి భోగి మంటల్లో కచాల్సింది పాత వస్తువులని కాదు , మనలోని పనికి రాని అలవాట్లు, చెడు లక్షణాలు. అప్పుడే మనకున్న పీడ పోయి మానసిక ఆరోగ్యం, విజయాలు వస్తాయి.భోగి పళ్ళను పోయడంలోని అంతరార్ధం తెలుస్సుకుందాం.. .భోగి రోజున భోగి పళ ్ళ పేరుతో రేగి పళ్ళను పిల్లల మీద పోస్తారు. రేగి చెట్టుకు బదరీ వృక్షం అనే సంస్కృత పేరు. రేగి చెట్లు, రాగి పండ్లు శ్రీమన్నారాయణ స్వామి ప్రతి రూపం . ఇది సూర్యునికి ప్రీతిపాత్రమైన ఫలం. సూర్యుని రూపం, రంగు, పేరు కలిగిన రేగుపళ్ళతో నాణేలను కలిపి పిల్లల తలపై పోస్తారు. వాటిని తల పై పోయడం వలన శ్రీ లక్ష్మి నారాయణుల అనుగ్రహం మన పిల్లల పై ఉంటుంది అని, పిల్లలకి ఉన్న దిష్టి తొలగి పోయి వారి ఎదుగుదలకు తోడ్పడుతుందని మన పెద్దల విశ్వాసం.మన బాహ్య నేత్రాలకి కనిపించని బ్రహ్మ రంద్రం మన తల పై భాగంలో ఉంటుంది. ఈ భోగి పండ్లను పోయి ఆ బ్రహ్మరంద్రాన్ని ప్రేరేపితం చేస్తే, పిల్లలలు జ్ఞానవంతులు అవుతారు. రేగు పండ్లు సూర్య కిరణలలోని ప్రాణశక్తి ని అధికంగా గ్రహించి, నిల్వ ఉంచుకుంటాయి కనుక వీటిని తల మీద పోయడం వలన వీటిలోని విద్యుచ్ఛక్తి, శరీరం ఫై, ఆరోగ్యం ఫై ప్రభావాన్ని చూపించి మంచి ఫలితాలు ఇస్తాయి. అందువలనే పిల్లలకి భోగి పండ్లు పోసి అసిర్వాదిస్తారు. మన ప్రతి సంప్రదాయం వెనుక అనేక అర్ధాలు, అంతర్ధాలు, రహస్యాలు ఉంటాయి. అవి తెలియకపోయినంత మాత్రం చేత ఆచార, సాంప్ర దాయా లను ముఢనమ్మకలు అనుకోవడం మూరత్వం. వాటి విలువ లను తెలుసుకొని చేసుకుంటే అవి మనకి మార్గదర్శకులు అవుతాయి.

# డి నోవా సీడ్స్ ఆధ్వర్యంలో మిరప తోట పైన అవగాహన

**- శ్రీ చరణ్ సీడ్స్ పాతర్లపాడు వారి సారధ్యంలో**

**-ముఖ్యఅతిథి డి నోవా సీడ్స్ కంపెనీ ఎండి రమేష్ రెడ్డి మరియు శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని. ఉపేందర్ రెడ్డి**

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సును రాయి పాడు గ్రామానికి చెందిన రైతు కోట లింగారెడ్డి మిరప క్షేత్రంలో ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు డినోవా సీడ్స్ ఎండి రమేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. డినోవా సీడ్స్ వారి చింటూ 920 మిరప రకలు రైతులను లాభాల బాటిలో ఉంచేలా తోడ్పడుత ంది అన్నారు ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా రోగనిరోధక మరియు తెగుళ్ళను తట్టుకొనే శక్తి కలిగి ఉండడం డినోవా సీడ్స్ విత్తనాల యొక్క ప్రత్యేకత. ఈ రకం ఏపుగా పెరిగి కాయ రంగు,పరిమాణం మొదటి కోత నుండి చివరి కోత వరకు ఒకే విధంగా ఉంటుంది. కాయ పరిమాణంతో పాటు గింజలు ఎక్కువగా ఉండటం



వల్ల పంట దిగుబడి అధికంగా ఉంటుంది అని, నాణ్యమైన విత్తనాలు అందించడంలో డినోవా సీడ్స్ సంస్థ ఎప్పుడు ముందు ఉంటుందని పేర్కొన్నారు. రైతు కోట లింగారెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత వాతా వరణ పరిస్థితులకు అనుకూలంగా ఈ విత్తనాన్ని ఎంచుకోవడం ద్వారా పెట్టుబడి వ్యాయం తగ్గడంతో పాటు అధిక దిగుబడి వచ్చే విధంగా రైతుకి ఎంతో భరోసాగా ఉంటుంది ప్రస్తుతం తాను సాగుచేసిన మూడు ఎకరాలలో ఎకరానికి 40 కింటా లు చొప్పున దిగుబడి వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు . ఈ కార్యక్ర మంలో శ్రీ చరణ్ సీడ్స్ ప్రొప్రైటర్ పులకాని ఉపేందర్ రెడ్డి డినోవా సీడ్స్ కంపెనీ ఎంప్లాయ్ సతీష్ రెడ్డి మరియు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన దాదాపు 600 మంది రైతులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# బిజెపి మండల అధ్యక్షుడిగా మరోసారి ఎన్నికైన రామారావు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా మరోసారి రామకృష్ణాపురం మాజీ సర్పంచ్ జర్పుల రామారావు ఎన్నికయ్యారు. ఆయనను మండల బిజెపి అధ్యక్షుడిగా నియమిస్తూ ఆ పార్టీ జిల్లా ఎన్నికల అధికారి గుండ గాని భరత్ గౌడ్ ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆ పార్టీ సీనియర్ నాయ ంకులు పోలూరి రామచంద్రయ్య ను నియమి ంచారు. ఇప్పటివరకు మండల అధ్యక్షుడిగా పనిచేస్తున్న రామారావు పనితీరు నచ్చడంతో ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం రెండోసారి పార్టీ మం డల అధ్యక్ష బాధ్యతలు అప్పజెప్పింది. రామారావు, రామచంద్రయ్య కావే ంపల్లి లో విలేకరులతో మాట్లాడుతూ మండలంలో బిజెపి పార్టీని నెంబర్ వన్ శక్తిగా నిలుపుతామని తెలిపారు. పార్టీ నాయకులకు కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లను. ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని బలోపేతం చేస్తామని వెల్లడించారు.

# వైరాలోఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు

**-ముఖ్యఅతిథి ఎమ్మెల్యే రాందాస్ నాయక్: పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్**

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా నియోజకవర్గ కేంద్రంలో ఏఐసిసి జనరల్ సెక్రటరీ వయనాడ్ ఎంపీ శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా పుట్టిన రోజు సందర్భంగా వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరై కేట్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రా కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ గారు మరియు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూఏఐసిసి జనరల్ సెక్రటరీగా ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కి అండగా భారత్ జోడోయాత్ర, భారత్, ఇంకా దేశంలో జరిగిన అనేక అక్రమాలను వెలుగు తీసే దాంట్లో అన్నకు తోడుండి ఈనాడు పార్లమెంట్ సభ్యురాలుగా పార్లమెంట్లో ప్రజల పక్షాన తన గొంతును వినిపిస్తున్నారు గొప్ప రాజకీయ కుటుంబంలో జన్మించిన శ్రీమతి ప్రియాంక గాంధీ వాద్రా వారి నాయకత్వం పటిమను కొనియాడారు ఈ కార్యక్రమంలో పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ



పట్టణ అధ్యక్షులు ఏదునూరు సీతారాములు, కట్ల రంగారావు, కట్ల సంతోష్,కాంగ్రెస్ పార్టీ వైరా మండల సేవ దల్ అధ్యక్షులు గోండేలా రవికుమార్, సూరంపల్లి రామారావు, పమ్మి అశోక్, కలవ సుజాత అభిమాన సంఘం నాయకులు గ్రంధి ప్రవీణ్, తాటికొండ రాము, మైలవరపు శ్రీను, మిట్టపల్లి రాఘవరావు, మెట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి నాగి, అనుమోలు భాస్కర్ రావు, వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**



మండల పరిధిలోని రేజర్ల గ్రామ పంచాయితీలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన రైతు కనుమతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఇటీవల ఆత్మహత్య ప్రయత్నం చేసుకోవడం జరిగి ంది. శ్రీనివాస్ రెడ్డి పూర్తిగా కోలుకొని స్వగ్రామం రేజర్లకు రాగ వారి నివాస గృహానికి వెళ్లి సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య పరామర్శించినరు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద గల స్వామి వివేకానంద విగ్రహానికి భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ పూలమాలలు వేసి జయంతి వేడుకల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, హిందుత్వ గొప్పతనాన్ని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు స్వామి వివేకానందా అని అదేవిధంగా దేశభక్తి అంటే కేవలం భావన మాత్రమే కాదు సమాజం లోని బడుగు, బలహీనులకు ఆసరాగా నిలవడం ద్వారా జాతి ప్రగతికి బాటలు వేయాలని, యువత మాత్రమే దేశానికి వెన్నెముకలా నిలబడగలదని చాటిచెప్పిన స్వామి వివేకానంద జయంతి సందర్భముగా వారికి ఘన నివాళులు అర్పిస్తూ జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఆ మహనీయని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏడో డివిజన్ కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్యామ్ రాథోడ్, నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షురాలు మందా సరస్వతి,ఖమ్మం టూ టౌన్ అధ్యక్షులు ధనియాకుల వెంకటనారాయణ యాదవ్, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరు కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు అనంత్ ఉపేందర్ గౌడ్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు గుత్తా వంశీ, ఓ .బి.సి.మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రుద్ర గాని మాధవ్, నాయకులు గజ్జల శ్రీనివాస్, జిల్లెల్ల నాగరాజు,పువ్వాడ నాగేందర్, యార్లగడ్డ రాఘవ, రవికుమార్, వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చల్లగుళ్ళకు ఇండియన్ ఐకాన్ గౌరవ పురస్కారం

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

దమ్మపేట మండలం, నాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు చల్లగుళ్ల అప్పారావుకు వివేకానంద ఇండియన్ ఐకాన్ పురస్కారం లభించింది. హైదరాబాద్ త్యాగరాయ గాన సభ కళాపరిషత్ లో తెలుగు, వెలుగు సాహితీ వేదిక వారు ఈ పురస్కారం అందజేశారు. పాఠశాలలో భౌతిక వనరుల ఏర్పాటు, విద్యార్థుల నమోదు పెంచడం, జాతీయ నాయకుల విగ్రహాల ఏర్పాటు, ఉచితంగా స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్ పంపిణీ తదితర కార్యక్రమాలు నిర్వహించినందుకు ఈ పురస్కారం లభించినట్లు అప్పారావు తెలిపారు.



# ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**

జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ పార్లమెంటు సభ్యులు ప్రియాంక గాంధీ పుట్టినరోజు వేడుకలను పెనుబల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు. శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ సూచనతో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వియ్యం బంజర గ్రామంలోని రింగ్ సెంటర్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేకులు కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కేరళ రాష్ట్రంలోని వయనాడ్ పార్లమెంటు సభ్యురాలిగా భారీ మెజార్టీతో గెలుపొంది మొదటిసారిగా పార్లమెంట్లో అడుగుపెట్టిన ప్రియాంక గాంధీ భవిష్యత్తులో మరెన్నో విజయాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చీకటి రామారావు, రాజబోయిన కోటేశ్వరరావు, మోరంపూడి బాబురావు, ఈడ కమలాకర్, గోగినేని రమేష్, వంగా దామోదర్, మేకతొట్టి కాంతయ్య, పిల్లి నవజీవన్, వంగ నిరంజన్, ఆళ్ల రాజశేఖర్, మిట్టపల్లి కిరణ్ కుమార్, అలుగోజు నరసింహారావు, భూక్య ప్రసాద్, గోదా చెన్నారావు, బుక్య పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర కాలనీ నందు సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

## నిర్వహించిన ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ - 315



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్) :**

శ్రీ వెంకటేశ్వర కాలనీ రోడ్ నెంబర్ 3, బురాన్పురం, ఖమ్మం నందు సంక్రాంతి సందర్భంగా ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ - 315 వారు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు మొదటి ప్రైజ్ దరిపల్లి (డేర్) కళాశాల యాజమాన్యం దరిపల్లి కిరణ్, స్వాతి చేతుల మీదుగా జాహ్నవికి, సెకండ్ ప్రైస్ ప్రభాకర్ రావు, వెంకట నరసమ్మ చేతుల మీదుగా కే.జ్యోతికి, మూడవ ప్రైస్ వెంకటేశ్వరరావు పద్మ చేతుల మీదుగా శివానికి, మధు రమణి చేతుల మీదుగా ఎస్.మహికి, కన్సోలేషన్ గా ఎన్.హేమలతకి పార్టిసిపేషన్ చేసిన అందరికీ కాలనీ ఫ్రెండ్స్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ ఖమ్మం డిస్ట్రిక్ 315 ఫాస్ట్ డిస్ట్రిక్ట్ చైర్మన్ శచిదేవి, క్లబ్ ప్రెసిడెంట్ స్వర్ణలత, సెక్రటరీ విజిత, ఎడిటర్ ఝాన్సీలక్ష్మి, ఫాస్ట్ ప్రెసిడెంట్స్ కవిత, ప్రమీల, జనాభాయ్ , మెంబర్స్ భవాని, స్వాతి, శ్రీ వెంకటేశ్వర కాలనీ వాసులు వెంకట్రాములు, ప్రభాకర్రావు, వెంకటేశ్వరరావు, మధు, జయచంద్రరావు, డాక్టర్ దరిపల్లి కిరణ్, నాగేశ్వరావు, ప్రవీణ్, వెంకటేశ్వర్లు, రిషి స్వర్ణలత, వెంకట నరసమ్మ, పద్మ, రమణి, కృష్ణలత, ఇందిరా మరియు కాలనీవాసులు అధిక సం ఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# క్రీడలు మానసిక శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయి

## -పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు





**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పిఆర్టియు జిల్లా ఉపాధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు పేర్కొన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా స్ఫూర్తి షటిల్ అసోసియేషన్ ఎస్ ఎస్ సి గ్రౌండ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఛాంపియన్స్ ట్రోఫీ షటిల్ టోర్నమెంట్లో గెలుపొందిన వారికి బహుమతి ప్ర దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ వయసుతో సంబంధం లేకుండా చిన్న, పెద్ద ఆడ, మగ తేడా లేకుండా అందరూ ఆటల పోటీలలో పాల్గొని ఆటలు ఆడి వారి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ టోర్నమెంట్ లో ప్రథమ బహుమతి పొందిన హుస్సేన్ ,కిన్నెర లక్ష్మణ్, రఘు ద్వితీయ బహుమతి పొందిన సుభహాన్, రాజేందర్ ,వహీద్ లకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో 52వ డివిజన్ కార్పొరేటర్ బుర్రి వెంకట కుమార్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, క్రీడాకారులు గోపి, ఉపేందర్, ఆర్టీసీ సంపత్, భాస్కర్, సతీష్, రమేష్ ,చిన్న లక్ష్మణ్ ,మాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలు

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి,వయనాడ్ పార్లమెంట్ సభ్యురాలు ప్రియాంక గాంధీ వాద్రా జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగినది.ముందుగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి ప్రియాంక గాంధీ వాద్రా కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ లతో కలిసి మాట్లాడుతూ ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, వయనాడ్ లోక్ సభ సభ్యురాలు, మన ప్రియతమ నేత ప్రియాంక గాంధీ వాద్రా కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారు ఈ దేశానికి ఎంత అవసరమని తన అన్న రాహుల్ గాంధీ తో భారత్ జోడో యాత్ర, భారత్ న్యాయ యాత్రతో దేశం అంతా పర్యటించి ప్రజా సమస్యలపై ఉక్కు పాదం మోపిన ముందుచూపు ఉన్న నాయకత్వం కలిగిన నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా అని,వారు పార్లమెంట్ సభ్యులుగా సభలో అధికారపక్ష పార్టీని ప్రశ్నల వర్షంతో ఇరుకులు పెట్టే విధానం ప్రజలకు అది చాలా అవసరమని అట్లాంటి నాయకత్వం కలిగిన నాయకురాలు మన పార్లమెంట్లో ఉండటం మన దేశ ప్రజలకు అంత అవసరమని అన్నారు. ముందు ముందు ఇంకా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి చేదోడు వాదోడుగా ఉండి మరిన్ని సేవలు అందించాలని వారు ఉన్నతమైన స్థాయిలో మరెన్నో పదవులు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా ఎం.పి.క్యాంప్ ఆఫీసు ఇన్చార్జి కొప్పుల చంద్రశేఖర్,మహిళా, ఐ.ఎన్.టి. యు.సి ,సేవాదళ్,కిసాన్ కాంగ్రెస్,ఎస్సీ సెల్ అధ్యక్షులు దొబ్బల సౌజన్య,కొత్తా సీతారాములు,సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, పల్లెబోయిన భారతిచంద్రం, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,మద్దినేని రమేష్, మాజీ ఎం.పి.టి.సి నల్లమోతు లక్ష్మయ్య,జిల్లా ఓ .బి.సి.సెల్ ఉపా గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,గజ్జి సూర్యనారాయణ,నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, యువజన కాంగ్రెస్ నాయకులు జెర్రిపోతుల అంజనీ కుమార్, బెజ్జం గంగాధర్,నగర కాంగ్రెస్ నాయకులు తూములూరి లక్ష్మీనరసింహారావు,కల్వకుంట్ల గోపాల్,బండి నాగేశ్వరరావు, భిక్షపతి రాథోడ్,సురేష్ నాయక్,న్యూకారపు వేంకటేశ్వరరావు, బోజేడ్ల సత్యనారాయణ,బచ్చలకూర నాగరాజు,కందుల శ్రీను, బడేమియా,జాని,పాషా, భవాని, రమాదేవి, చల్లా ప్రతీభరెడ్డి ,జ్యోతి,చంద్రకళ, శ్రీలేఖ,లక్ష్మి, సమీరా,శ్రీశైలం, సాదే శంకర్, ఆలె సాయి కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్ విడుదల చేసిన ఎమ్మెల్యే

**వైరాసూర్యమేజర్ న్యూస్::**



రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యం లో నిర్వహించనున్న కామన్ ఎంట్రన్స్ టెస్ట్ 2025 పోస్టర్ ను వైరా శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆదివారం వైరా క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తో కలిసి విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది విద్యావంతులు ఈ ఎంట్రన్స్ టెస్ట్ కోసం ఎదురు చూస్తున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే మంచి సంకల్పం తో కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహిస్తుందన్నారు. కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తు చేసుకునే చివరి తేదీ 01- 02-2025. పరీక్ష తేదీ 23-03-2025 గా నిర్ణయించి దానికి సంబంధించిన పోస్టర్ ను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాల లో విడుదల చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమం లో వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సూరంపల్లి రామారావు, ఎదునూరి సీతారాములు, ధార్న శేఖర్, బోళ్ళ గంగారావు, పనితి శ్రీను,మిట్టపల్లి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన ఎంపీ రఘురాం రెడ్డి...

## -ఘనస్వాగతం పలికిన గాలిబ్ పాషా

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



మండలంలోని అమ్మపాలెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గాలిబ్ పాషా పిల్లలు ముస్కాన్, మౌలా ని,లిమ్రా ను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి ఆశీర్వదించారు.తనికెళ్ళ మెయిన్ రోడ్ వద్ద నిర్మించిన నూతన గృహం ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం నిర్వహించారు.వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కలేకపోయి ఎంపీ రఘురాం రెడ్డి ఆదివారం కుటుంబ సభ్యులను అభినందించారు.ఈ సందర్భంగా గాలిబ్ పాషా సతీమణి,కుటుంబ సమేతంగా ఎంపీ రఘురాం రెడ్డి కి పుష్ప గుచ్ఛం ఇచ్చి ఘనస్వాగతం పలికారు.నూతన గృహ ప్రవేశం,గాలిబ్ పాషా చిన్న కుమార్తె గారాల పట్టి ముద్దులకూతురు లిమ్రా పుట్టిన రోజు ఒకే రోజు కావడంతో శుభాకాంక్షలు తెలిపి ఆశీ ర్వదించారు.కుటుంబ సమేతంగా ఎంపీని శాలువాలతో సత్కరిం చారు.వారి వెంట జిల్లా నాయకులు కొప్పుల.చంద్రశేఖర్,కిషన్ మోహా న్,స్థానిక నాయకులు కోసూరి.నాగ సైదులు,టీ.నరసింహారావు హుస్సేన్,నాగేశ్వరావు, సలీం,నరేంద్ర నాయుడు,సీతారాములు,అన్వర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



జడ్పీఎస్ఎస్ వియ్యం బంజర్ 2006 - 07 విద్యా సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని జడ్పీఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. నాటి స్నేహితులు నేడు కలుసుకొని ఒకరి గురించి మరొకరు జీవితాలలో జరిగిన ఒడిదుడుకులను కష్ట, సుఖాలను పంచుకున్నారు. గుర్తుకొస్తున్నాయి అంటూ చేసిన అల్లరులు, చిలిపి చేష్టలు, అల్లరులు అలుగులు తీపి గుర్తులుగా మిగిలిపోయిన జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి ఆశీస్సులను పొందారు. ఆత్మీయ సమ్మేళ నిర్వాహకులు ఘనంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వాహకులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లబోయిన విజయకృష్ణ, పులపాక పెద్దబాబు, కత్రోజు లక్ష్మాచారి, కోమటి చిన్న నరసింహారావు, బాగా రవీంద్ర, మోదుగు మధు, మోదుగు సుధీర్, మేక నాగేంద్రబాబు, గద్దె విజయ్ మోహన్, బండారు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యకు శుభాకాంక్షలు తెలిపిన బాణాల

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

ఖమ్మం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా రెండవ సారి ఎంపికైన దొబ్బల సౌజన్య కు నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యం కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన కార్యక్ర మంలో దొబ్బల సౌజన్య కు బొకే అందించి, శాలువా తో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించిన సౌజన్య జిల్లాలో ఉన్న మహిళా కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ కష్టసుఖాలలో వారికి వెన్నుద న్నుగా నిలిచి, అనేక ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించి ఆనాటి అధికార పార్టీ టీఆర్ఎస్ ను తీటగా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీ అధికారంలో రావడానికి తన వంతు పాత్ర పోషించారు, పార్టీలో కార్యకర్తగా ఉండడానికే భయపడి ఇంట్లో నుంచి బయటికి రాని పరిస్థితుల్లో ఒక మహిళగా ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాల పట్ల తనదైన శైలిలో నిరసనలు ధర్నాలు నిర్వహించి ఫైర్ బ్రాండ్ గా నిలిచారు. మహిళ లు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పై పోరాడి



కాంగ్రెస్ పార్టీ పట్ల సానుకూలత పెంచేలా చేశారు, ఆమె కార్యదక్షత గుర్తించిన సెంట్రల్ కమిటీ, స్టేట్ కమిటీ మరొకసారి జిల్లా పార్టీ మహిళా అధ్యక్షురాలుగా అవకాశం కల్పించటం పట్ల హర్షం వ్యక్తం చే స్తూ వారు పడ్డ కష్టానికి గీటు రాయి గా ఈ పదవి నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జల వెంకన్న, గజ్జి సూర్యనారాయణ ప్రధాన కార్యదర్శి భమ్మిడి శ్రీనివాస రావు, నగర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు సంపటం నరసింహారావు, త్రీ టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు దేశబోయిన శ్రీశైలం తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# చిత్తారు సింహాద్రి కు మాజీ ఎంపీ నామ పరామర్శ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



అఖిల భారత యువ యాదవ మహాసభ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు, టిపిసి కమిటీ మాజీ సభ్యులు చిత్తారు సింహాద్రి తండ్రి హుస్సేన్ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మం కార్పొరేషన్ మధురానగర్‌లోని సింహాద్రి నివాసానికి వెళ్లి హుస్సేన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వివరాలు అడిగి తెలుసుకుని, సింహాద్రి తో పాటుగా వారి తమ్ముడు విశ్వనాధంను మరియు కుటుంబ సభ్యులను పరామర్శించినారు. ఈ కార్యక్రమం లో నామ వెంట గొడ్డేటి మాధవరావు, మోరంపూడి ప్రసాద్, మొగ్రిమేకల కోటయ్య, చేతుల నాగేశ్వరరావు, వాకదని కోటేశ్వరావు, పొదిల భూపతి, లింగరాజు, బంధం నాగేశ్వరరావు, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, నవీన్ తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరి పైన ఉంది

**- సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

స్వేచ్ఛ సమానత్వం సౌభ్రాతృత్వం ముఖ్యమైన అంశాలుగా భారత రాజ్యాంగం ఏర్పడిందని దాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత భారతీయ పౌరులమైన మన అందరి మీద ఉందని ప్రముఖ పాత్రికేయులు, సామాజిక ఉద్యమకారులు పాశం యాదగిరి అన్నారు స్థానిక పీజీ కళాశాల నందు తెలంగాణ చైతన్య వేదిక ఆధ్వర్యంలో జరిగిన "75 వసంతాల భారత రాజ్యాంగం స్వేచ్ఛ సమానత్వం సవాళ్లు" అనే అంశంపై జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై రాజ్యాం గానికి ముప్పు వాటిల్లినప్పుడల్లా మేధావులు గళం విప్పాలని, సమాజానికి మేధావులు దిక్సూచిగా ఉండాలని, ప్రశ్నించే తత్వాన్ని అల వర్చుకోవాలని రాజ్యాంగ నిర్మించడం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చేసిన శ్రమను మరిచిపోకూడదని రాజకీయ వ్యవస్థలు రాజ్యాంగాన్ని తమకు అనుకూలంగా మార్చే ప్రయత్నాల్ని అడ్డుకోవాలని ఓటు మనకు రాజ్యాంగం కల్పించిన హక్కుని దాని ద్వారా ప్రజల నుదిటి రాతలను మార్చవచ్చుని కానీ వ్యాపార వర్గాలు రాజకీయ రంగంలో చేరడం వల్ల చివరికి రాజకీయం వ్యాపారంగా మారిందని కేవలం ధనవంతులు మాత్రమే పోటీ చేయడానికి అర్హులుఅన్న విధంగా మారిందని. అర్హులు చట్టసభల్లో అడిగిడితే సమాజానికి మేలు జరుగుతుందని రాజ్యాంగం పట్ల, ఎన్నికల పట్ల, సమాజం పట్ల, ప్రజలను చైతన్య పరచవలసిన బాధ్యత నేటి యువతరం పైన ఎంతైనా ఉందని ఆయన అన్నారు. స్త్రీ




సమానత్వం కోసం రాజ్యాంగంలో ఎన్నో అంశాలు పొందుపరిచారని వాటిని అమలు పరచాల్సినటువంటి బాధ్యత నేటి ప్రభుత్వాలపైన ఉందని ఆయన తెలిపారు. ఈ సదస్సుకు తెలంగాణ చైతన్య వేదిక కన్వీనర్ ములక సురేష్ అధ్యక్షత వహించగా కాకతీయ యూనివర్సిటీ విశ్రాంత అధ్యాపకులు కూరపాటి వెంకట నారాయణ తెలంగాణ వికాస సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏరోజు శ్రీనివాస్, స్థానిక మహిళా కళాశాల అధ్యాపకురాలు విజయలక్ష్మి, వీరనారి మహిళా సంఘ అధ్యక్షులు ఉపేంద్ర , బిసి ఇంటలెక్చువల్ ఫోరం కన్వీనర్ డాక్టర్ వీరస్వామి, సామాజిక ఉద్యమకారులు గుంతేటి వీరభద్రం గోపగాని శంకర్రావు విజయకుమారి చెరుకుపల్లి నాగేశ్వరరావు, రవి , పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే నజియా ఎస్ శ్రీనివాస్, పెద్దపాక నాగభూషణం, పి.నాగయ్య, రావుల వెంకటేశ్వర్లు, సుశీల భాయ్ కవిత భాయ్, జ్యోతి, రవీందర్, వీరన్న శోభన్, జల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడు అందరికి స్ఫూర్తిదాయకం..మురళీ కృష్ణ

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)



దేశం అభివృద్ధి చెందాలంటే అది కేవలం యువత ద్వారానే సాధ్యం అవుతుందని బిజెపి మండల నూతనాధ్యక్షులు కవిడ.మురళీ కృష్ణ అన్నారు. వివేకానంద జయంతి వేడుకలను బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బండారు.నరేష్ హాజరై వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద ఆనాడు అన్న మాట్లను స్మరిస్తూ యువత ద్వారానే దేశ అభివృద్ధి జరిగిద్దని గట్టిగా నమ్మిన వ్యక్తి చికాగో లో జరిగిన ప్రపంచ మేధావుల సదస్సులో భారత దేశ ఖ్యాతిని పెంచిన ఘనత ను వివరించారు.యువత స్వామి వివేకానంద స్ఫూర్తి తో ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు తుప్పత్తి.మల్లికార్జున్,గుగులోతుకుమార్,నాగరాజు,శివ,నాగార్జున,రాజేష్, నరేష్,సత్యనారాయణ,యాస.బాలకృష్ణ, పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ జెకెఎం జూనియర్ కాలేజ్ సిల్వర్ జూబ్లీ వేడుకలు

ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-

మండల కేంద్రం వెర్రుపాలెంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ కళాశాల 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పూర్వ విద్యార్థులు కళాశాల సిల్వర్ జూబ్లీ వేడుకలను ఆదివారం కళాశాల గౌరవ ప్రిన్సిపల్ జమలాపురపు గోపాల రావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. కళాశాల వ్యవస్థాపకులు, డైరెక్టర్ దండెం సత్యనారాయణరెడ్డి- అలివేలు దంపతులను గజమాలతో పూర్వ విద ్యార్థులు ఘనంగా సన్మానించి జ్ఞాపకలను అందించారు.కళాశాల గౌరవ ప్రిన్సిపల్ జమలాపూరపు గోపాల కిషన్ రావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలలో ముఖ్యఅతిథిగా కాకతీయ యూనివర్సిటీ రిటైర్డ్ అధ్యాపక ులు ప్రొఫెసర్ పింగళి నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులు అంతా విద్యార్థిదశ నుండి బాహ్య ప్రపంచం పట్ల అవగాహన నేర్చుకుని ఉండాలని సూచించారు. ప్రతి విషయాన్ని చిన్నతనం నుండే అలవం ్చుకోవడం వలన విద్యార్థులు సృజనాత్మకత పెరిగి తద్వారా భవిష్యత్తు లో మంచి కొలువులలో స్థిరపడేందుకు వారికి ఉపయోగ పడుతుందని సూచించారు.విద్యార్థులు ఓనమాలు నేర్పిన ఉపాధ్యాయుడి నుండి తామకు ఉన్నత చదువులు నేర్పిన కళాశాల అధ్యాపకులను ఎప్పటికీ మరవకూడదని వారిని ఎప్పుడు గౌరవిస్తూ వారి పాఠాలను ఒక పుస్తకంగా తీర్చిదిద్దుకుంటే జీవితంలో ఎటువంటి ఎదురొడ్డ లేకుండా



స్థిరపడేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివే ముందు ఇష్టంగా చదివే దాన్ని ఎన్నుకోవాలని అన్నారు.కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్, ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ జి యాదవ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అంకితభావంతో మంచి కొలువులలో స్థిరపడిన తర్వాత కూడా పేద విద్యార్థుల పట్ల చేయూతనిచ్చే విధంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులు,పూర్వ అధ్యాపకులు,క ాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ అంకశాల సాంబశివరావు, కళాశాల ప్రిన్సిపల్ నాగిరెడ్డి సౌజన్య,కళాశాల బాధ్యులు ఎం శ్యామ్ ప్రసాద్,ఎర్రబోలు నాగేశ్వరరావు,పూర్వ విద్యార్థులు కొమ్మూరు శ్రీనివాసరావు,పగడాల రామారావు,షేక్ నాగులు మీరా,నరసింహ రెడ్డి, తదితరులు,సిబ్బంది పాల్గొన్నారు.

# భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



తెలుగు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా ప్రతీ ఇంటిలో పండుగ సంబరాలు నింపే సంక్రాంతి పర్వది నం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు భోగి, సంక్రాంతి, కనుమ పండుగ శుభాకాంక్షలు తెలిపా రు, ప్రతి ఇంటా పచ్చని తోరణాలు, రంగవల్లులు అలంకరిం చుకుని ప్రజలంతా సంతోషాలు పంచుకో వాలని ఆకాంక్షించారు. పాడిపంటలతో రైతులు ఉల్లాసంగా ఉండాలని, కార్మికులు, ఉద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు ఈ పండుగను సుఖసంతోషాలతో జరుపుకుని భోగభాగ్యాలు సంపాదించాలని ఆకాంక్షించారు. సాంప్రదాయ పూజలతో, కుటుంబ సమేతంగా పండుగ వేడుకలు జరుపుకుని ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం వెల్లివిరియాలని కోరుకుంటూ నామ తన సంక్రాంతి శుభాకాంక్షలను తెలియజేశారు.

# గ్రామపంచాయతీ సిబ్బంది పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

## -తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఏఐటీయుసి





**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 రఘునాథపాలెం మండలం తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో సమావేశం మండల అధ్యక్షులు బానోత్ మంగీలాల అధ్యక్షతన చింతగుర్తి గ్రామంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశములో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ, తోట రామాంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టల మల్లయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పెండింగ్ వేతనాలు రెండు నెలల నుంచి ఆరు నెలల వరకు పెండింగ్ ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని మరియు పంచాయతీ సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది అనంతరం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు గుగులోతు రాందాస్ మండల అధ్యక్షులు మంగీలాల్ మండల కార్యదర్శి రాజగోపాల్ మండల ఉపాధ్యక్షులు పెనుగూరి సీతారాములు వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన పంచాయతీ సిబ్బంది వీరయ్య, పెండ్యాల సీతారామయ్య, కౌసల్య,శేఖర్,నెహ్రు, రాము ,ఉపేందర్, సైదులు,వెంకటేష్,రంజాన్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

# యువతకు ఆదర్శం వివేకానందుడు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




స్వామి వివేకానంద జయంతి జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో ప్రిన్సిపల్ స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు వివేకానందుడు యువతకు ఆదర్శమని వివేకానందుని బోధనలు పాటించిన యువత మానసికంగా శారీరకంగా దృఢంగా ఎదుగుతారని తెలుపుతూ బలమే జీవనం బలహీనతే మరణం అన్న వివేకానంద సూక్తులు గుర్తు చేసుకున్నారు. స్వామి వివేకానంద మానవుడు తన అంతరాత్మను తెలుసుకొని ఆత్మజ్ఞాని అవ్వాలని అంతర్ముకుడైన మానవుడు ఉన్నతంగా ఎదుగుతాడని బోధించారని డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరిఅన్నారు. భారత జాతి గర్వించదగిన వ్యక్తి స్వామి వివేకానంద వారు విశ్వమత మహాసభలకు హాజరై భారత దేశ సనాతన ధర్మానికి ప్రతినిధిగా విశ్వ వేదిక పైన భారత దేశ కీర్తి పతాకను ఎగరవేసిన మహనీయుడు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానంద నుండి నేర్చుకోవలసిన విషయాలు విద్యార్థి దశ నుండే తెలుసుకుంటే విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతులుగా ఎదుగుతారని ఆకాంక్షించారు.


ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిపి చెకప్ చేసి మందులను పంపిణీ చేస్తున్న సిబ్బంది

## -నెల నెలా వైద్య శిబిరం విజయవంతం ,-192 మంది రోగులకు వైద్య సేవలు అందించిన డాక్టర్స్







**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 25 వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 192 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్,బీపీ, ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ చీకటి భారవి ఎండి, డిఎం,(గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్), ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు 115 మందికి బిపి, షుగర్ తో పాటు జీర్ణకోశ వ్యాదులకు, డాక్టర్ గుడిపూడి రాజేష్ (ఈఎన్టి) 24 మందికి చెవి ముక్కు గొంతు సంబంధిత వైద్య సేవలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. మరో 53 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం)ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీటికి అనుబంధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.వైద్య సేవలు అందించిన డాక్టర్ కొల్లి అనుదీప్ కు,దాతలు, సిబ్బంది,వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నెల రెండవ ఆదివారం షుగర్ బిపి జనరల్ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలకు బీపీ చెకప్, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వర రావు,బండి పుష్పలత,ఎస్ కే తానీషా, ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్ సభ్యులు దండా సూర్యనారాయణ,చెరువు నరసింహారావు,కొంగర నారాయణ రావు,వల్లంచెట్ల భాస్కరరావు,ఎస్.కె జమాల్ పాషా,షేక్ అబ్దుల్ రహీం,మంకెనపల్లి నరసింహారావు,ఎస్కే అబ్దుల్,డి నాగేశ్వరరావు, ఎస్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలు

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వయనాడ్ లోకసభ సభ్యురాలు ప్రియాంక గాంధీ పుట్టిన రోజు వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు . తొలత కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మున్ముందు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి, బొగ్గుల గోవర్ధన్ రెడ్డి, అనుమోలు. వెంకటకృష్ణా రావు మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు,శీలం. శ్రీనివాసరెడ్డి, మీడియా చైర్మెన్ మల్లెల లక్ష్మణరావు, కంచర్ల వెంకట నరసయ్య,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, దేవరకొండ రాజీవ్ గాంధీ, దేవరకొండ శ్రీను,యన్నం పిచ్చిరెడ్డి, జానీ భాష , యెన్నం నంద్రు జనార్ధన్,గుడేటి బాబురావు, వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం కాలమానిని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వం సేవలను కొనియాడారు .అభివృద్ధిలో ఉద్యోగస్తులు ముందు వరుసలో ఉండి సంక్షేమ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలియజేశారు కాలమానిని అవిష్కరణలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గంగావతి శ్రీనివాస్ నాయక్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బాదావత్ శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి వీరన్న కోశాధికారి దేవా నాయక్ కేంద్ర కమిటీ సభ్యులు ఎల్ ఎఫ్ ఎల్ వీరు నాయక్ రమేష్ నరేష్ హిరాలాల్ పాల్గొన్నారు

# రేషన్ షాప్‌ను ప్రారంభించిన తహసీల్దార్ లూథర్ విల్సన్



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 రఘునాథపాలెం మండల పరిధిలోని పువ్వాడ ఉదయ్ నగర్ లో ఆదివారం రేషన్ షాప్ ను మండల తహసిల్దార్ లూథర్ విల్సన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీలర్ నందా, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఎస్ కే.సిద్దిక్ కాంపాటి వెంకన్న, రఫీ, నూతన్ ప్రసాద్, సందీప్, జరీనా, జ్యోతి, నాగమణి, ఇస్మాయిల్, శివ,సాదిక్, పాషా, విజయ్, వెంకన్న, రామ్మూర్తి పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 11న శ్రీ రెక్కల రామక్క జాతరకు సన్నాహాలు

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, ఆధ్వర్యంలో కోరం వంశీయుల సమావేశం



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – మండల పరిధిలోని మర్కోడు గ్రామ పరిధిలోని పెద్దూరు గ్రామంలో వెలసి ఉన్న కొమరం వంశీయుల ఇలవేల్పు శ్రీ రెక్కల రామక్క జాతర నిర్వహణకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఆదివారం కోరం వంశీయులు సమావేశమై ఫిబ్రవరి 11న అంగరంగ వైభవంగా అమ్మవారి జాతర నిర్వహించేందుకు సన్నాహాలు మొదలయ్యాయి. ఆలయ ప్రాంగణంలో కొమరం రాంబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొన్నారు. తొలుత గర్భగుడిలో కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కనకయ్య, మాజీ జెడ్పిటిసి హనుమంతరావు, ఏఈఓ లక్ష్మణరావు, సత్యనారాయణ, కొమరం వెంకటేశ్వర్లు. మాట్లాడుతూ ఫిబ్రవరి నెల 11 నుండి రెక్కల రామక్క జాతరను నిర్వహించడం జరుగుతుందని, ఉమ్మడి రాష్ట్రాలలోని కొమరం వంశీయులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. రెక్కల రామక్క ఫిబ్రవరి 11న మండ మెలుగుట, ఒక్క పొద్దుల ఆచారం, నిండు జాతర వనం నుండి ఆలయానికి తీసుకురావడం, మొక్కులు చెల్లించుట, అమ్మవారిని వన ప్రదేశానికి పంపించడం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11న జరుగు జాతరలోపు, కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో క్షేత్ర పరిశోదన చేసి పుస్తకం రాసి చరిత్ర నిర్మాణం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ రామ్మూర్తి, మాజీ సర్పంచులు శంకర్ నరసింహారావు, అబ్బయ్య, కాంతారావు, నరసింహరావు పిసి రామారావు, రామ్మూర్తి, వెంకటకృష్ణ, లక్ష్మయ్య, సతీష్ రఘుపతి, వెంకటేశ్వర్లు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** వివేకానంద జయంతి వేడుకలను పోస్టాఫీసు సెంటర్‌లోని సింగరేణి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత స్వామి వివేకానంద ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నేతాజీ సురవతో భారతదేశంలోని యువతీ యువకులు చైతన్యవంతులయ్యారని ఆయన స్ఫూర్తితోనే ఉన్నత చదువులు చదివి దేశ కీర్తి ప్రతిష్టలు పెంచారని తెలిపారు. సంస్కృతి సాంప్రదాయాలను యువత మర్చిపోకూడదని వివేకానందుని ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ అకౌంట్స్ ,టెక్నికల్ ఆఫీసర్ అభ్యర్థులకు వ్రాత పరీక్ష



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్( ఈ1–గ్రేడ్), జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(సివిల్ ఈ1–గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించారు.జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్( ఈ1–గ్రేడ్) '6' ఖాళీలకు గాను అర్హులయిన '93' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '79' మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్(సివిల్ ఈ1–గ్రేడ్) '11' ఖాళీలకు గాను అర్హులయిన '3' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '3' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్‌సి కె.శ్రీనివాస రావు, జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్, సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్,ఆర్‌సి కె.శ్రీనివాస రావు, జిఎం విజిలెన్స్ (ఈ, ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, పర్సనల్ మేనేజర్ కే ప్రకాశ రావు, డిప్యూ.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ యం.డి. జాకీర్ హుస్సేన్, సీనియర్ పిఓ హాషిం పాషా, మహిళా డిగ్రీ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఝాన్సీ రాణి, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# సబ్ మార్కెట్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన ట్రేడర్స్

### శాశ్వత పత్తి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం

### మార్కెట్ ను ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల కేంద్రంలోని పత్తి సబ్ మార్కెట్ లో నెలకొన్న సమస్యలను స్థానిక ట్రేడర్స్ వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ దృష్టికి తీసుకువచ్చారు. మండల కేంద్రంలోని నవోదయ కాంప్లెక్స్ వద్ద ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలిసిన ట్రేడర్స్ సబ్ మార్కెట్‌లోని పలు సమస్యలను ఎమ్మెల్యేకి వివరించారు.గత కొన్ని ఏళ్లుగా ప్రైవేటు స్థలంలో సబ్ మార్కెట్ కొనసాగుతుందని, ఖమ్మం జిల్లా ఏన్కూరు మార్కెట్ కు అనుసంధానంగా జూలూరుపాడు స్థలంలో ఉప మార్కెట్ ఏర్పాటు చేశారని, మార్కెట్ నిబంధనలకు అనుగుణంగా సుమారు 12 మంది ట్రేడర్స్ లైసెన్సులు కలిగి ఉన్నామని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం గిరిజన సంఘాల నాయకులు సబ్ మార్కెట్ వద్దకు వచ్చి ఏజెన్సీ ప్రాంతమైన జూలూరుపాడు ప్రైవేట్ స్థలంలో పిసా చట్ట నిబంధనలకు విరుద్ధంగా మార్కెట్ ను ఏర్పాటు చేయడం, గిరిజనేతర వ్యక్తులు వ్యాపార లావాదేవీలు మార్కెట్లో నిర్వహించడం సరికాదని మాట్లాడారని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారుల వద్దకు వెళ్లి ప్రైవేటు స్థలంలో నిర్వహిస్తున్న సబ్ మార్కెట్‌కు విద్యుత్ సరఫరా నిలిపివేయాలని తెలిపారని, విద్యుత్ శాఖ అధికారులు ట్రేడర్స్ కౌంటర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేయునున్నట్లు తెలిపి, పది రోజుల గడువు ఇచ్చారని ఎమ్మెల్యేకు తెలిపారు. జూలూరుపాడు ఉప మార్కెట్ కు అంతర్ రాష్ట్రాల నుంచి పత్తి అమ్మకానికి రైతులు వస్తుంటారని, ఉప మార్కెట్ పై ఆధారపడి గిరిజన,గిరిజనేతర హమాలీలా కుటుంబాలు జీవిస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం జూలూరుపాడు లో శాశ్వత మార్కెట్ నిర్మించేందుకు గతంలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని, ఆ స్థలంలో శాశ్వత మార్కెట్ ను ఏర్పాటు చేసి స్థానికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వివరించారు. ట్రేడర్స్ వినతి కి స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ డివిజన్ అధికారులను ఫోన్‌లొ సంప్రదించి ఉప మార్కెట్‌కు విద్యుత్ సరఫరాను వెంటనే పునరుద్ధరించాలని, స్థానిక పత్తి కొనుగోలుదారులు ట్రేడర్స్ కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అదేశించారు. జూలూరుపాడు లో ప్రభుత్వ స్థలంలో శాశ్వత మార్కెట్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తుందని,త్వరలోనే ఆ సమస్య పరిష్కారం అవుతుందన్నారు. శాశ్వత మార్కెట్ లొ మౌలిక వసతుల కల్పన జరుగుతుందని,తద్వారా రైతులకు,హమాలీలు, ట్రేడర్స్ కు మేలు జరుగుతుందన్నారు.మండలంలో గిరిజన,గిరిజనేతర సమస్యలను సృష్టించవద్దని, అంతా కలిసికట్టుగా సమన్వయంతో వ్యాపారాలు నిర్వహించుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలంతా సంక్రాంతి పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు, ట్రేడర్స్ పెండ్యాల రామ నరసింహారావు,షేక్ అన్వర్, తొండెపు సుబ్బారావు, నవీన్, కృష్ణయ్య, కొదుమూరి రమేష్, కడియాల శ్రీను, కాలసాని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి

### టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు




**ఆళ్ళపల్లి, సూర్య( మేజర్ న్యూస్) –** రిటైర్మెంట్ వయస్సు పెంచే నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగ. రాంబాబు డిమాండ్ చేశారు.ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ ఉద్యోగులపదవి విరమణ వయస్సు పెంచాలనే ఆలోచన మానుకోని, నిరుద్యోగులకు ఉద్యోగకల్పన చేయాలని కోరారు. ఎన్నో ఏడ్లగా ఉద్యోగం కోసం నిరీక్షస్తున్న నిరుద్యోగులకు ఇది గొడ్డలి పెట్టు లాంటిదని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను, ప్రస్తుతప్రభుత్వం కొనసాగించడం అనైతిక చర్య అన్నారు. ప్రస్తుతజీవన పరిణామరేటు పరిశీలిస్తే ప్రస్తుతం ఉన్న 61సంవత్సరాలపదవి విరమణ వయస్సు సరి పోతుందని, కేవలం పదవి విరమణ బెనిపిట్స్, గ్రాట్యూటీ, కమ్యూటేషన్,లీవ్ ఎన్కష్మెంట్, జి.పి.ఎఫ్ ఫైనల్ పేమెంట్స్ చెల్లించలేక నే ఈ నిర్ణయం తీసుకునే ఆలోచన చేయడం విచారకరమని వెంటనే అట్టి నిర్ణయాన్ని మానుకోవాలని డిమాండ్ చేశారు. 2024 మార్చి నుండి రిటైర్ అయిన ఏఉద్యోగికి, ఉపాధ్యాయునికి ఎలాంటి పదవి విరమణ చెల్లింపులు చేయక పోవడం దుర దృష్ట కరమని, అది వారి మనోధైర్యాన్ని దెబ్బతీస్తుందని,అనేక ఆరోగ్యసమస్య లు తెస్తుందని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఆశాస్త్రీ య మైన పదవి విరమణ పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని నిరుద్యోగులకు చేయూత నివ్వాలని కోరారు.

సూర్య
www.suryaa.com
సోమవారం 13 జనవరి 2025

# కారేపల్లి, కామేపల్లి మండలాలకు అనుసంధానం చేయాలి


## -తెలుగు దేశం లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, - మల్లెంపాటి అప్పారావు



**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

జనవరి 12 ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ఉపయోగించి కామేపల్లి, కారేపల్లి మండలం లోని అన్ని చెరువులను కూడా నింపాలని తెలుగుదేశం పార్టీ తరపున ప్రభుత్వాన్ని కోరుతున్నాం అనాదిగా ఎలాంటి నీటి సౌకర్యం లేకుండా తీవ్ర దుర్భిక్షాన్ని ఎదుర్కొంటున్న కామేపల్లి కారేపల్లి మండలాలకు కూడా నీటి సౌకర్యం కల్పించి పూర్తి గిరిజన ప్రాంతమైన రైతాంగాన్ని ఆదుకో వాలని తద్వారా అక్కడి ప్రజల జీవన ప్రమాణాలు పెరిగే విధముగా ప్రభుత్వం ప్రయత్నించాలని డిమాండ్ చేస్తున్నాం వేలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టి అభివృద్ధిని హైదరాబాద్ లో కేంద్రీకరించడం కాకుండా గ్రామీణ ప్రాంతాలలో కూడా అభివృద్ధి జరగాలని అందుకు తగిన నిధులు ఈ జిల్లాకు చెందిన మంత్రులు తీసుకురావాలని ముఖ్యంగా గిరిజన ప్రాంత గ్రామాలు అభివృద్ధి కి నోచుకునే విధముగా చూడాల్సిన అవసరం ఉన్నదని అందుకు గాను తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తుంది కామేపల్లి కారేపల్లి గిరిజన మండలాలను నిర్లక్ష్యం చేస్తే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అందుకు బాధ్యులు అయినవారికి అక్కడి ప్రజలే తగిన గుణపాఠం చెప్పుతారు అలాకాకుండా ఉండాలంటే కామేపల్లి కారేపల్లి మండలం లోని చెరువులు కూడా ఈ ఎత్తిపోతల పథకం ద్వారా నింపాలని తెలుగు దేశం పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం

# శుభకార్యాలకు హాజరైన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి





**ముదిగొండ:సూర్య మేజర్ న్యూస్**

ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ఆదివారం ముదిగొండ మండలం బాణాపురంలో ఓ శుభకార్యానికి హాజరయ్యారు. స్థానిక పార్టీ నాయకులు ఆవుల అప్పిరెడ్డి ముని మనవడి అన్నప్రాశన వేడుకకు మాజీ మంత్రి సంభాని చంద్ర శేఖర్, సుడిగాలి కిషన్ రావ్ తో కలిసి హాజరై దీవించారు. ఇదే గ్రామంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు అలవాల రామకృష్ణ, అనూష దంపతుల కుమారుల పంచ కట్టు వేడుకకు హాజరై.. పిల్లలను దీవించారు. తనికెళ్ళలో..: కొణిజర్ల మండలం తనికెళ్లలో దూదేకుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు షేక్. గాలిబ్ పాషా నూతన గృహప్రవేశ వేడుకకు హాజరయ్యారు. గాలిబ్ పాషా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అనంత రెడ్డి, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కారుకు ప్రమాదం









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఒకేసారి రెండు టైర్లు పేలడంతో కంట్రోల్ తప్పిన కారు డ్రైవర్ చాకచక్యంతో తప్పిన ముప్పు.వరంగల్ నుండి ఖమ్మం వస్తుండగా తిరుమలాయపాలెం వద్ద ఘటన. ఎస్కార్ట్ కారులో ఖమ్మం కు చేరుకున్న పొంగులేటి కారులో పొంగులేటితో పాటు భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్ డీసీసీబీ డైరెక్టర్లు బొర్రా రాజశేఖర్ ,తుళ్లూరి బ్రహ్మయ్య.

# ఇమ్మానుయేలు ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరించిన

## -సంఘ కాపరి వడ్లమూడి డేవిడ్ రాజ్





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇస్సంపల్లి లో ఇమ్మానియేల్ ప్రార్థన మందిరంలో నూతన సంవత్సరం క్యాలెండర్ సంఘ సభ్యుల మధ్య ఆవిష్కరించిన సంఘ కాపరి పాస్టర్. వడ్లముడి.డేవిడ్ రాజు.ఈ సందర్బ ంగా ఆయన మాట్లాడుతూ... నూతన సంవత్సరంలో యేసుక్రీస్తు నిత్య సన్నిధిలో ప్రతి ఒక్కరూ నిలిచి నడవాలని కోరారు.యేసుక్రీస్తు అందరికీ ప్రభువు అని వెల్లడిం చారు.నిత్య రాజ్యంలో చేరాలంటే ఏసుక్రీస్తును వెంబడించాలని కోరారు. ఈ లోకం స్థిరము కాదు కానీ పరలోక రాజ్యం స్థిరమని అన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# వివేకానంద జీవితం నేటి తరంకు ఆదర్శం



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

వివేకానంద జీవితం నేటి తరం కు ఆదర్శమని బీజేపీ మండలాధ్యక్షుడు పాగర్తి సుధాకర్ పేర్కొన్నా రు. మండల కేంద్రంలో ఆదివారం వివేకానంద జయంతి ని నిర్వహించారు.ఆయన చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశ ప్రగతిలో యువశక్తి కీలకంగా మారిందని అన్నారు. యువత అంతా వివేకానంద చూపిన మార్గంలో పయనించాలని సూచించారు...కేంద్ర ప్రభుత్వం యువత కోసం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.యువత సత్తా చాటేలా ముందుకు దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు షర్ఫుద్దీన్, సయ్యద్ మోహినుద్దీన్, యువతీ,యువకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు సంక్రాంతి శుభాకాంక్షలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సంక్రాంతి పండుగ సందర్భంగా రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలుగు ప్రజలందరికి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.భోగి, మకర సంక్రాంతి,కనుమ పండుగల సందర్భంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వాసులు,దేశంలోని వివిధ రాష్ట్రాలు,విదేశాలలో స్థిరపడిన, నివసిస్తున్న తెలుగు వారందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.భోగి మంటలు వేసేటప్పుడు,పతంగులు ఎగరేసే సందర్భాలలో ఎటువంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అవసరమైన ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర యువతకు హితవు పలికారు.కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంక్రాంతి సంబురాలను ప్రశాంతంగా జరుపుకోవలసిందిగా ఎంపీ వద్దిరాజు తెలుగు వారందరిని కోరారు.